# తొలి అక్షరం

తెలుగు దిన పత్రిక

చైర్మెన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 01 సంచిక - 341 పేజీలు - 6 గురువారం 31 అక్టోబర్ 2024


## స్థానిక ఎన్నికల్లో బిసి రిజర్వేషన్లకు కమిషన్

### - తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం

**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 30 :** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల అమలుకు ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలని తెలంగాణ ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. బిసి రిజర్వేషన్లను త్వరగా తేల్చితే స్థానిక ఎన్నికల్లో లబ్ది ఉంటుందని పిటిషనర్ వాదనతో ధర్మాసనం ఏకీభవించింది. ఈ క్రమంలో బీసీ రిజర్వేషన్ల అమలుకు ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలని తెలంగాణ హైకోర్టు ఆదేశించింది. స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లకు సంబంధించి ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఒక జీవో విడుదల చేసింది. బీసీ రిజర్వేషన్లపై అధ్యయనం చేసే బాధ్య తను రాష్ట్ర ప్రభుత్వం బీసీ కమిషన్‌కు అప్పగించింది. దీనిని సవాల్ చేస్తూ బీసీ సంక్షేమ సంఘం నేత ఆర్.కృష్ణయ్య హైకో ర్టును ఆశ్రయించారు. రిజర్వేషన్ల అమలుపై అధ్యయనం చేసే బాధ్యతను బీసీ కమిషన్‌కు అప్పగించడం సుప్రీంకోర్టు తీర్పు లకు విరుద్ధమని పిటిషనర్ తరపు న్యాయవాది వాదించారు.




# దేశానికి రోల్‌మోడల్‌గా బిసి కులగణన

- కులగణన హామీని నిలబెట్టుకుంటున్న కాంగ్రెస్
- సోనియాకు ఇచ్చిన హామీ అమలుచేసే యత్నం
- భవిష్యత్ జగనగణనకు ప్రామాణికంగా సర్వే
- గాంధీభవన్‌లో పార్టీ సమావేశంలో సిఎం రేవంత్

**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 30 :** ప్రభుత్వం చేపట్టబోతున్న బిసి కులగణన దేశానికే రోల్ మోడల్‌గా మార్చాలని పార్టీ శ్రేణులకు సీఎం రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. బిసి కులగణన హామీని నిలబెట్టుకోవడం ద్వారా తెలంగాణను ఆదర్శంగా నిలుపుదామని అన్నారు. రాజకీయంగా ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా సోనియాగాంధీ ఇచ్చిన మాటను నిలబెట్టి తీరుతామని స్పష్టం చేశారు. కులగణనపై గాంధీభవన్‌లో జరిగిన ఉన్నతస్థాయి పార్టీ సమావేశంలో పాల్గొన్న సీఎం.. ప్రక్రియపై దిశానిర్దేశం చేశారు. భవిష్యత్తులో కేంద్ర ప్రభుత్వం చేపట్టే జనగణనలో మన తెలంగాణను మోడల్‌గా పరిగణనలోకి తీసుకునేలా డాక్యుమెంటును కేంద్రానికి పంపుతామని వివరించారు. కులగణనపై సమన్వయం చేసుకునేందుకు 33 జిల్లాలకు 33 మంది ప్రత్యేక అబ్జర్వర్లను నియమించాలని రేవంత్ రెడ్డి సూచించారు. బాధ్యతగా పనిచేయాలని కష్టానికి తగిన ఫలితం తప్పకుండా ఉంటుందని స్పష్టం చేశారు. రాహుల్ గాంధీ ఇచ్చిన మాట అమలు చేసే క్రమంలో ఎవరు అభ్యంతరకరంగా వ్యవహరించినా పార్టీ క్షమించదని హెచ్చరించారు. నవంబర్ 31లోగా ప్రక్రియ పూర్తి చేసి భవిష్యత్తు యుద్ధానికి సిద్ధం కావాలని పిలుపు నిచ్చారు. తెలంగాణ వివరాలు 2లో

# పంచాయితీలను నిర్వీర్యం చేస్తున్న రాష్ట్రం

- కేంద్రం నిధులు ఇచ్చినా దారి మళ్లించిన రేవంత్
- రు.1200కోట్లు విడుదల చేస్తే..కేవలం 200 కోట్లు ఖర్చు
- సర్కార్ తీరుపై మండిపడ్డ బిజెపి ఎంపి రఘునందన్ రావు



**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 30 :** గ్రామాల అభివృద్ధిని కాంక్షించి కేంద్రం నిధులు విడుదల చేస్తున్నా ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల అభివృద్ధి కుంటుపడుతోందని బిజెపి మెదక్ ఎంపీ రఘునందన్ రావు అన్నారు. గ్రామాలకు కేటాయించిన నిధులను పక్కదారి పట్టిం చడం సరికాదన్నారు.పల్లె ప్రగతి నిధులు విడుదల చేయకుండా గ్రామీణ ప్రాంతాల్లో

వివరాలు 2లో

# మూసీ సుందరీకరణతో పేదల ఇళ్ల కూల్చివేత

- ఇళ్ల కూల్చివేతను తప్పకుండా వ్యతిరేకిస్తాం
- మల్లన్న సాగర్‌ను మించి మూసీకి పరిహారం ఇవ్వాలి
- రేవంత్ పాదయాత్ర చేస్తే మేమూ వస్తాం
- కుర్చీకాపాడుకునేందుకే రేవంత్ రెడ్డి తంటాలు
- ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే వంద సీట్లు ఖాయం
- కేసులతో బెదిరింపులకు దిగితే భయపడేది లేదు
- మాజీ మంత్రి హరీష్ రావు



**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 30 :** మూసీ సుందరీ కరణకు తాము అనుకూలమేనని.. అయితే సుందరీకరణ పేరిట స్థిరాస్తి వ్యాపారానికి వ్యతిరేకమని బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. మూసీ పేరిట కమీషన్లు, పేదల ఇళ్లను కూల్చడం వంటి వాటిని వ్యతిరేకిస్తున్నామన్నారు. మల్లన్న సాగర్ నిర్వాసిత కాలనీ రాజమౌళి సినిమాను తలపిస్తోందంటూ ఎద్దేవా చేశారు. మల్లన్నసాగర్ బాధితులకు ఒక్క ఇల్లూ కట్టలేదని తప్పుగా మాట్లాడారని.. మల్లన్నసాగర్‌కు 50వేల ఎకరాలు కాదు.. 17వేల ఎకరాలేనన్నారు. 14వేల ఎకరాలు ప్రభుత్వ పట్టా అసైన్డ్ భూమి.. 3వేల ఎకరాలు ఫారెస్ట్ భూమి అని చెప్పారు. ఏడు గ్రామాలు ముంపునకు గురైతే 14 గ్రామాలు అయ్యాయని తెలిపారు. సీఎం ఇలా మాట్లాడుతూపోతే ఇక ఆయన మాటలను ఎవరూ నమ్మరన్నారు. మూసీ బాధితులకు మల్లన్న సాగర్‌కు మించిన పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. మూసీ బాధితులకు గచ్చిబౌలి భూముల్లో ఇళ్లను నిర్మించి ఇవ్వాలి. హైదరాబాద్ నుంచి వాడపల్లి వరకు పాదయాత్ర చేద్దాం. సీఎం రేవంత్ రెడ్డి సెక్యూరిటీ లేకుండా పాదయాత్రకు రావాలని షరతు విధించారు. మమ్మల్ని డీల్ చేయడం కాదు.. రేవంత్ రెడ్డి తన కుర్చీని వివరాలు 2లో

# జన్వాడ ఫామ్‌హౌజ్ కేసు

- పోలీసుల ఎదుట విచారణకు పాకాల హాజరు



**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 30 :** జన్వాడ ఫామ్‌హౌస్ కేసుకు సంబంధించి మాజీ మంత్రి కేటీఆర్ బావమరిది రాజ్ పాకాల మోకిల పోలీసుల ఎదుట విచారణకు హాజరయ్యారు. దాడి జరిగిన సమయంలో అదృశ్యమైన పాకాల బుధవారం పోలీసుల ఎదుట ప్రత్యక్షం అయ్యారు. అలాగే హైకోర్టులో ముందస్తు బెయిల్ కూడా దాఖలు చేశారు. ఈ క్రమంలో న్యాయవాదితో పాటు ఆయన విచారణకు వచ్చారు. నార్సింగి ఏసీపీ రమణ గౌడ్ ఆధ్వర్యంలో విచారణ సాగుతోంది. ఇటీవల రాజ్ పాకాలకు పోలీసులు నోటీసులు జారీ చేశారు. పార్టీ కేసుకు సంబంధించి విచారించాల్సి ఉందని అందులో పేర్కొన్నారు. జన్వాడలో ఫామ్‌హౌస్‌పై ఇటీవల సైబరాబాద్ ఎస్‌వోటీ పోలీసులు దాడులు చేశారు. ఇక్కడి రిజర్వ్ కాలనీలో ఉన్న రాజ్ పాకాల ఫామ్‌హౌస్‌లో శనివారం రాత్రి పార్టీ నిర్వహి ంచారు. భారీ శబ్దాలతో ఈవెంట్ నిర్వహిస్తున్నట్లు సమాచారం అందడంతో పోలీసులు తనిఖీలు చేపట్టారు. 21 మంది పురుషులు, 14 మంది మహిళలను అదుపులోకి తీసుకున్నారు. 35 మందితో నిర్వాహకులు మద్యం పార్టీ నిర్వహిం చారు. డ్రగ్స్ పరీక్షలు నిర్వహించిన పోలీసులు.. రాజ్ పాకాల స్నేహితుడు విజయ్ మద్దూరి కొకైన్ తీసుకున్నట్లు నిర్ధరించారు. ఎన్‌డీపీఎస్ యాక్ట్ కింద కేసు నమోదు చేశారు. ఈ కేసు విచారణలో భాగంగానే రాజ్ పాకాలకు నోటీసులు ఇచ్చారు.



## ఆ ఏరివేతల వెనుక హెూం శాఖ మంత్రి అమిత్ షా

- కెనడా ప్రభుత్వం ఆరోపణ

**తొలి అక్షరం/న్యూఢిల్లీ,అక్టోబర్ 30 :** కెనడాలో ఉన్న సిక్కు వేర్పాటువాదల ఏరివేతకు ప్లాన్ వేసింది భారత హెూంశాఖ మంత్రి అమిత్ షా అని కెనడా ప్రభుత్వం ఆరోపించింది. ప్రధాని మోదీకి సన్నిహితుడైన అమిత్ షా సిక్కు వేర్పాటువాదులను టార్గెట్ చేసినట్లు ఆ దేశం పేర్కొన్నది. కెనడా చేసిన ఆరోపణలను భారత ప్రభుత్వం కొట్టిపారేసింది. ఖలిస్తానీల ఏరివేత వెనుక అమిత్ షా పాత్ర లేదని భారత ప్రభుత్వం స్పష్టం చేసింది. సిక్కు వేర్పాటువాదులను షా టార్గెట్ చేసిన విషయాన్ని కెనడా విదేశాంగ శాఖ మంత్రి డేవిడ్ మారిసన్ తొలుత అమెరికాకు చేరవేశారు. అమెరికాకు చెందిన వాషింగ్టన్ పోస్టు పత్రికకు ఆ సమాచారం ఇచ్చింది తానే అని డేవిడ్ పార్లమెంటరీ ప్యానెల్ భేటీలో తెలిపారు. సిక్కు వేర్పాటువాదుల హత్యకు ప్లాన్ వేసిన వ్యక్తి షానేనా అని ఓ జర్నలిస్టు అడిగారని, అయితే ఆ వ్యక్తికి అవునని తాను సమాధానం ఇచ్చినట్లు మారిసన్ తెలిపారు.

## యూ ట్యూబర్ హర్షసాయికి ఊరట

### ముందస్తు బెయిల్ మంజూరు చేసిన హైకోర్టు




**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 30 :** లైంగిక వేధింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రముఖ యూట్యూబర్ హర్ష సాయి కి తెలంగాణ హైకోర్టులో ఊరట లభించింది. తనపై పెట్టిన కేసు చెల్లదని హర్ష సాయి హైకోర్టును ఆశ్రయించగా, ఈ కేసుపై విచారించిన న్యాయస్థానం బుధవారం అతడికి ముందస్తు బెయిల్ మంజూరు చేసింది.హర్షసాయిపై సెప్టెం బర్ 24న నార్సింగి పోలీస్ స్టేషన్లో కేసు నమోదైంది. పెళ్లి పేరుతో అత్యాచారం చేశాడంటూ హర్షసాయిపై ఓ యువతి ఫిర్యాదు చేసింది. నార్సింగి పోలీసులు అతడిపై కేసు

వివరాలు 2లో

## మీడియా అకాడమీ చైర్మన్‌తో సమాచార శాఖ కమిషనర్ భేటీ

**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 30 :** తెలంగాణ రాష్ట్ర సమాచార మరియు పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన ఎస్.హరీష్ బుధవారం మీడియా అకాడమీ ఛైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి÷–తో భేటీ అయ్యారు. బి.ఆర్.కె భవన్ లోని ఆయన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. సందర్భంగా కొత్త కమిషనర్ కు చైర్మన్ శుభాకాంక్షలు తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమ చర్యలపై వారు చర్చించారు.




## రాష్ట్ర ప్రజలు సుఖశాంతులతో వర్ధిల్లాలి



**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 30 :** రాష్ట్ర ప్రజలకు బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ దీపావళి పండుగ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. మనిషి తనలోని మూర?త్వాన్ని, అజ్ఞానాన్ని తొలగించుకుని జ్ఞాన దీపాలను వెలిగించుకోవాలనే తాత్వికతను దీపావళి పండుగ మనకు అందిస్తుందని కేసీఆర్ తెలిపారు.దీపావళి పర్వదినానికి హిందూ సంస్కృతిలో ప్రత్యేక స్థానం ఉన్నదన్నారు. రాష్ట్ర ప్రజలందరూ సుఖశాంతులతో వర్ధిల్లాలని దీపావళి సందర్భంగా కేసీఆర్ ప్రార్థించారు.

## రాష్ట్ర ప్రజలకు మంత్రి పొన్నం ప్రభాకర్ దీపావళి శుభాకాంక్షలు



## గల్ఫ్ కార్మికుల సమస్యల అధ్యయనానికి త్వరలో అడ్వయిజరీ కమిటీ ఏర్పాటు...

**- గల్ఫ్ ఎక్స్ గ్రేషియా అందజేసిన మంత్రి పొన్నం ప్రభాకర్**



**తొలి అక్షరం/ఇల్లంతకుంట,అక్టోబర్ 30:** సౌదీ అరేబియాలో మృతి చెందిన కరీంనగర్ జిల్లా చొప్పదండి మండలం భూపాలపట్నం గ్రామానికి చెందిన పులి అంజయ్య కుటుంబానికి మంగళవారం రూ.5 లక్షల గల్ఫ్ ఎక్స్ గ్రేషియా మంజూరి పత్రం (ప్రొసీడింగ్స్) ను మంత్రి పొన్నం ప్రభాకర్, కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఒక కార్యక్రమంలో అందజేశారు. చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ గల్ఫ్ మృతుల కుటుంబాలను ఆదుకోవడానికి రూ.5 లక్షల ఎక్స్ గ్రేషియా (మృతధన సహాయం) ఇవ్వడం దేశ చరిత్రలోనే ప్రథ మం అని అన్నారు. గల్ఫ్ కార్మికులు, ఎన్నారైలు తమ సమస్యలు విన్నవించుకోవడానికి హైదరాబాద్ ప్రజాభవన్ లో 'ప్రవాసీ ప్రజావాణి' కౌంటర్ ఏర్పాటు చేశామని, గల్ఫ్ కార్మికుల సమస్య లు అధ్యయనం చేసి ప్రభుత్వానికి సూచనలు చేయడానికి త్వర లో అడ్వయిజరీ కమిటీ ఏర్పాటు చేస్తామని మంత్రి చెప్పారు.

## రాష్ట్ర ప్రజలకు మంత్రి పొన్నం ప్రభాకర్ దీపావళి శుభాకాంక్షలు



**తొలి అక్షరం/హైదరాబాద్: అక్టోబర్ 30 :**రాష్ట్ర ప్రజలకు రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ దీపావళి చీకటిని పారద్రోలి ప్రజలందరి జీవితాల్లో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని కుటుంబ సమేతంగా ఆనందోత్సాహాల మధ్య జాగ్రత్తగా పండగ జరుపుకోవాలని కోరారు.

## విద్యుత్ చార్జీలు పెంచకుండా అడ్డుకున్నాం

**- రాష్ట్రవ్యాప్తంగా బిఆర్ఎస్ సంబురాలు**




**తొలి అక్షరం/హైదరాబాద్: అక్టోబర్ 30 :** కరెంట్ చార్జీలను పెంచాలన్న ప్రభుత్వ ప్రయత్నానికి చెక్ పెట్టించ గలిగామని బీఆర్ఎస్ చెబుతోంది. ఇఆర్సిని కలి వాదనలు సక్రమంగా వినిపించడం వల్లనే పెంపు సాధ్యం కాలేదని అంటున్నారు. సామాన్యుడిపై విద్యుత్ భారం పడకుండా ఎలక్ట్రిసిటీ రెగ్యులటరీ కమిషన్ ముందు తమ వాదనలు బలంగా వినిపించి పేద ప్రజలపై భారం పడకుండా చూడడంలో బీఆర్ఎస్ పార్టీ సాధించిన గొప్ప విజయం సాధించిందని అంటున్నారు. విద్యుత్ బిల్లుల తగ్గింపుపై విజయం సాధించిన సందర్భంగా పార్టీ పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పటాకులు కాల్చి సంబురాలు జరుపుకున్నారు. స్వీట్లు పంచిపెట్టారు. కేసీఆర్, కేటీఆర్ చిత్రపటాలకు క్షీరాభి షేకాలు చేశారు. ఆయా కార్యక్రమాల్లో బీఆర్ఎస్ ప్రజాప్రతి నిధులు, నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## యూ ట్యూబర్ హర్షసాయికి ఊరట

(మొదటి పేజీ తరువాయి)

నమోదు చేశారు. పెళ్లి చేసుకుంటానని నమ్మించి.. హర్ష, అతడి తండ్రి రాధాకృష్ణ తన వద్ద నుంచి రూ. 2 కోట్లు తీసుకున్నారని ఫిర్యాదులో యువతి పేర్కొంది. హర్షసాయితో పాటు అతని తండ్రి రాధాకృష్ణపై కూడా కేసు నమోదు చేశారు. ఈబాధిత యువతి హర్ష సాయితో కలిసి ఓ సినిమా కూడా నిర్మించినట్లు సమాచారం. ఆమెకు సొంత ప్రొడక్షన్ కూడా ఉంది. శ్రీ పిక్చర్స్ బ్యానర్లో హర్షసాయి హీరోగా మెగా అనే మూవీని ఆమె నిర్మించారట. బాధిత యువతి.. బిగ్ బాస్ ఓటీటీ కంటెస్టెంట్గా చేశారు. లైంగిక వేధింపుల కేసు నమోదు అయినప్పటి నుండి హర్ష సాయి ఎక్కడా కనిపించలేదు. తనపై నమోదైన కేసుపై న్యాయపర పోరాటానికి సిద్ధమని ఇన్స్టాగ్రామ్లో స్టోరీ షేర్ చేశాడు. హర్ష సాయిను పోలీసులు అదుపులోకి తీసుకునే ముందు నుంచే తన లాయర్ ద్వారా ముందస్తు బెయిల్ కోసం ప్రయత్నాలు మొదలుపెట్టాడు. కానీ చాలాసార్లు బెయిల్ రిజెక్ట్ అయ్యింది. బాధితురాలు కొన్నాళ్లకు హర్ష సాయి తండ్రిపైన కూడా కేసు పెట్టింది. ఇద్దరూ బెయిల్ కోసం ఎన్నో ప్రయత్నాలు చేయగా తాజాగా వారికి బెయిల్ మంజూరైంది.

# దేశానికి రోల్‌మోడల్‌గా బిసి కులగణన

(మొదటి పేజీ తరువాయి)

నుంచి నరేంద్ర మోదీపై యుద్ధం ప్రకటించాల్సి ఉందని స్పష్టం చేశారు. కులగణన ఎక్స్‌రే మాత్రమే కాదని అది మెగా హెల్త్ చెకప్ లాంటిదని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. ప్రభుత్వ ఆదాయాన్ని సామాజిక న్యాయం ప్రకారం పంచడమే కాంగ్రెస్ విధానమని స్పష్టం చేశారు. నవంబర్ 6 నుంచి తెలంగాణలో కులగణన పక్రియను ప్రారంభించ నున్నారు. దేశంలో తొలిసారిగా ఇక్కడ కులగణన చేపట్టనున్నారు. నవంబర్ 6న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని ఆహ్వానించాలని రాష్ట్ర నాయకత్వం యోచిస్తోంది. ఈమేరకు గాంధీ భవన్‌లో పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పాల్గొన్నారు. కులగణన తర్వాత ఏయే సంక్షేమ కార్యక్రమాలకు ఎంత నిధులు కేటాయించాలో తెలిసే అవకాశం ఉంది. త్వరలో దీనిపై అఖిలపక్ష సమావేశం నిర్వహిస్తామని మంత్రులు తెలిపారు. త్వరలో అన్ని జిల్లాల్లో కులగణనపై సమావేశాలు ఏర్పాటు చేస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. సామాజికంగా, ఆర్థికంగా వెనకబడిన వారిని ఆదుకోవడానికి ఈ సర్వే ఉపయోగపడుతుందని చెప్పారు. రాహుల్ గాంధీ హామీ మేరకు కులగణన చేస్తున్నామన్నారు. సర్వేతో అందరి సామాజిక, ఆర్థిక పరిస్థితులు తెలుస్తాయని పేర్కొన్నారు. భవిష్యత్‌లో దేశమంతా తెలంగాణను అనుసరిస్తుందని భట్టి విక్రమార్క తెలిపారు. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు, ఎమ్మెల్యేలు, పార్టీ సీనియర్ నేతలు సమావేశంలో పాల్గొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్నది బీసీ కులగణన కాదు.. సమగ్ర కులగణన అని పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్ స్పష్టం చేశారు. కులగణన సర్వేను కాంగ్రెస్ అత్యంత ప్రాధాన్యం ఉన్న విషయంగా తీసుకుందన్నారు. కులగణన ఎక్స్ రే మాత్రమే కాదు మెగా హెల్త్ చెకప్ లాంటిదన్నారు. భారత్ జోడో యాత్రలో రాహుల్ అన్ని పరిస్థితులు చూశారు... కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో కులగణన చేయాలని నిర్ణయించారు. కులగణన నిష్పక్షపాతంగా నిర్వహిస్తామని అన్నారు. నవంబర్ 2న జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహిస్తామన్నారు. ఈ సమావేశాలకు అన్ని వర్గాల ప్రజలను ఆహ్వానిస్తామని తెలిపారు. డిసెంబర్ 7 నాటికి కాంగ్రెస్ ఏడాది పాలన పూర్తవుతుందని మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. ఆలోపు సమగ్ర కులగణన సర్వేను హైకోర్టుకు అందిస్తామన్నారు. రాహుల్ ఇచ్చిన మాటను నెరవేర్చబోతున్నామన్నారు. రాహుల్ ప్రధాని కావడానికి తెలంగాణ మోడల్ ఉపయోగపడుతుందన్నారు. నవంబర్ 31 లోగా కులగణన పూర్తి చేస్తామన్నారు. కులగణనపై నవంబర్ 5 లేదా 6 న రాష్ట్రస్థాయి సమావేశం ఉంటుందన్నారు. ఈ సమావేశానికి అన్ని వర్గాల ప్రజలను భాగస్వామ్యులను చేస్తామని చెప్పారు. కేంద్రం చేపట్టబోయే జనగణనలో ఓబీసీ కులగణను చేర్చాలని కోరుతామన్నారు. ప్రభుత్వ ఆదాయన్ని సామాజిక న్యాయం ప్రకారం పంచుతామని మహేశ్ కుమార్ గౌడ్ చెప్పారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌లో భాగంగా రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు.. దేశంలో మొదటిసారి సమగ్ర కుల గణన పక్రియ ఈనెల 6 వ తేదిన ప్రారంభమవుతుందని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. బుధవారం ఆయన గాంధీభవన్‌లో మీడియా సమావేశంలో మాట్లాడారు. సమగ్ర సర్వే సక్రమంగా జరిగి భవిష్యత్‌లో అందరికి సమ న్యాయం జరిగేలా అందరు సహకరించాలన్నారు. దీనికి సంబంధించి త్వరలో అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. క్షేత్ర స్థాయిలో ఉన్న కాంగ్రెస్ నాయకులు కూడా గ్రామీణ ప్రాంతాలలో అధికారులకు సహకరించాలని సూచించారు. 50 ఇళ్లకు అధికారుల బృందం సమగ్ర సమాచార సేకరణ చేపడుతుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు అన్ని రకాలుగా అందుబాటులో ఉండాలన్నారు. తెలంగాణలో కులగణన పక్రియను చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం చారిత్రక నిర్ణయం తీసుకుందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. భారాస నేతలు ప్రభుత్వాన్ని విమర్శించ డమే పనిగా పెట్టుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెనుకబడిన కులాలకు చెందిన వారిపై భారాసకు ప్రేమలేదన్నారు. తెలంగాణ పీసీసీ చీఫ్‌గా బలహీన వర్గాలకు చెందిన వ్యక్తినే కాంగ్రెస్ పార్టీ నియమిం చిందని ఈ సందర్భంగా మంత్రి గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఏ కార్యక్రమం చేపట్టినా ప్రతిపక్ష నేతలు విమర్శలు చేస్తూ.. అనవసర రాద్ధాంతం చేస్తున్నారని మండిపడ్డారు. గత ప్రభుత్వం చేసిన అప్పులకు ఈ ప్రభుత్వం వడ్డీలు కడుతోందన్నారు. మేనిఫెస్టోలో ప్రకటించని కార్యక్రమాలనూ చేపడుతున్నామన్న విషయాన్ని ప్రతిపక్ష నేతలు గుర్తించాలని హితవు పలికారు.

# పంచాయితీలను నిర్వీర్యం చేస్తున్న రాష్ట్రం

(మొదటి పేజీ తరువాయి)

అభివృద్ధి కుంటుపడిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వాకంతో పంచాయతీ సెక్రటరీలు కూడా సొంత డబ్బుతో పనులు చేయించారన్నారు.రాష్ట్రంలో ఎవరు అధికారంలో ఉన్నా గ్రామాలు బాగుండాలని కేంద్ర ప్రభుత్వం నిధులు విడుదల చేస్తుందని రఘునందన్ రావు అన్నారు. ఆరునెలల క్రితం కేంద్రం 1200 కోట్ల రూపాయలు విడుదల చేసిందని తెలిపారు. బుధవారం ఆయన హైదరాబాద్‌లోని భాజపా కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీలను రాష్ట్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తున్నదని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద రూ.1200 కోట్ల నిధులు విడుదల చేస్తే.. రాష్ట్ర ప్రభుత్వం కేవలం రూ.200 కోట్లు మాత్రమే ఖర్చు చేసిందన్నారు. మిగిలిన రూ.1000 కోట్ల నిధులను రేవంత్‌రెడ్డి సర్కారు ఇతర కార్యకలాపాలకు దారి మళ్లించిందని ఆరోపించారు. గ్రామ పంచాయతీల్లో విద్యుత్ బిల్లులు చెల్లించలేని పరిస్థితి ఉందన్న రఘునందన్.. పల్లె ప్రగతికి నిధులు వెచ్చించడం లేదని దుయ్యబట్టారు. పంచాయతీ కార్యదర్శులు సొంతంగా శానిటైజేషన్ కోసం రూ.3 లక్షల నుంచి రూ.5 లక్షల వరకు ఖర్చు చేస్తున్నారని తెలిపారు. గ్రామాల్లో పనులు పూర్తి చేసి బిల్లుల కోసం ఎదురు చూస్తున్నారని.. కేవలం 200 కోట్ల రూపాయలు మాత్రమే ఖర్చు చేసి మిగిలిన నిధులు దారి మళ్లించారని మండిపడ్డారు. ఆ బిల్లులు ఇవ్వకపోవడంతో కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన రూ.600 కోట్లు పెండింగ్‌లో పడ్డాయన్నారు. కేంద్ర ప్రభుత్వం 15వ ఆర్థిక సంఘం రెకమండేషన్ మేరకు రూ.500 కోట్లు విడుదల చేసిందని.. నేషనల్ హెల్త్ మిషన్ కోసం 300 కోట్ల రూపాయలు విడుదల చేసిందని చెప్పారు. హెల్త్ సెంటర్ నిర్మాణం చేయాలని చెప్పిందన్నారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం నిర్వాకంతో గ్రామాలలో జ్వరాలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం రెండు వేల కోట్ల రూపాయలు విడుదల చేసినా తెలంగాణ సర్కార్ వాటిని దారి మళ్లించిందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం నిధులు కావాలి కానీ కేంద్రం పేరు చెప్పేందుకు మనసు రాదంటూ మండిపడ్డారు. నియోజకవర్గానికి 3,500 ఇల్లు కట్టిస్తామని చెప్పిందని.. వాటిని కట్టేందుకు కూడా రాష్ట్ర ప్రభుత్వం వద్ద నిధులు లేవని.. ఆ నిధులను కూడా అర్బన్ మిషన్ కింద సేకరిస్తోందన్నారు. వాటిని ఎవరు పంచాలనేది దానిపై కొట్లాట మొదలైందన్నారు. కలెక్టర్‌లతో కాకుండా గ్రామాల్లో కాంగ్రెస్ కార్యకర్తల చేతుల మీదుగా ఆ నిధులు అందజేస్తామని చెబుతున్నారన్నారు. మునిసిపాలిటీలలో 250 కోట్ల రూపాయలు కేంద్ర ప్రభుత్వం తాగునీటి కోసం విడుదల చేసిందన్నారు. మా పైసలు తీసుకుని మా భాగస్వామ్యం లేకుండా ఇళ్లను పంచిపెడితే కచ్చితంగా అడ్డుకుంటాం. ఇందిరమ్మ కమిటీలు చెల్లుబాటు కావు. ప్రతి స్కీంకు ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ పేర్లు పెట్టే భావదారిద్య్రం ఉంది. మూసీ శుద్ధి, సుందరీకరణకు మేం వ్యతిరేకం కాదు . అభివృద్ధి పేరుతో కార్పొరేట్ కంపెనీలకు పనులు అప్పజెబితే మాత్రం వ్యతిరేకిస్తాం. మూసీకి కొండ పోచమ్మ సాగర్ నుంచి నీరు తెస్తే 1500 కోట్ల రూపాయలు ఖర్చవుతాయి. మల్లన్న సాగర్ నుంచి నీరు తెస్తే 7వేల కోట్ల రూపాయలు ఖర్చు అవుతుంది. పేదోళ్లు కట్టిన ఇంటి వద్ద 50 మీటర్ల దూరం అభివృద్ధి చేస్తాం అంటున్నారు. మూసీ అభివృద్ధిలో క్విడ్ ప్రోక్రో ఉన్నట్లు అనుమానం ఉంది. ప్రజలు బీఆర్ఎస్‌కు సీఆర్ఎస్ ఇచ్చారు.. వారిని ఫాం హౌస్‌లకు పరిమితం చేశారు. పేదోళ్లకు కట్టించేందుకు కేంద్ర ప్రభుత్వం ఎన్ని నిధులైనా ఇస్తుంది. కుక్కతోక పటాకులు పేలుస్తారా .. సుతీల్ బాంబు పేలుస్తారా చూడాలి. అదిపేలుస్తాం ఇది పేలుస్తాం అని బ్రేకింగ్ ప్లేట్ల కోసం మాట్లాడకుండా అవినీతిపరులను అరెస్టు చేస్తే మేం స్వాగతిస్తాం అని ఎంపీ రఘునందర్ రావు వెల్లడించారు.

# మూసీ సుందరీకరణతో పేదల ఇళ్ల కూల్చివేత

(మొదటి పేజీ తరువాయి)

కాపాడుకోవాలి. పక్కనున్న వాళ్లే ఆయన్ను దించేయకుండా జాగ్రత్త పడాలి. ప్రభుత్వం వచ్చి ఏడాదైనా.. 6 మంత్రి పదవులు నింపుకోలేదు. ఇప్పుడు ఎన్నికలు జరిగితే భారాసకు 100 సీట్లు రావడం ఖాయమని హరీశ్‌రావు ధీమా వ్యక్తం చేశారు. ఇప్పటికిప్పుడు రాష్ట్రంలో ఎన్నికలు వచ్చినా బీఆర్ఎస్‌కు వంద సీట్లు వస్తాయని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు స్పష్టం చేశారు. తెలంగాణ భవన్‌లో ఆయన బుధవారం మీడియాతో మాట్లాడారు. రేవంత్‌రెడ్డికి సీఎం పదవి కేసీఆర్ పెట్టిన భిక్ష అని స్పష్టం చేశారు. కేసీఆర్ లేకుంటే తెలంగాణ వచ్చేది కాదని.. రేవంత్ సీఎం అయ్యేవాడు కాదన్నారు. కేసీఆర్‌కు, రేవంత్‌కు నక్కకు.. నాగలోకానికి ఉన్నంత తేడా ఉందన్నారు. సీనియర్లు తన కుర్చీని గుంజుకోకుండా రేవంత్ చేసుకోవాలని.. తన కుర్చీని ఎప్పుడు గుంజుకుపోతారోనన్న భయంలో రేవంత్ ఉన్నాడన్నారు. ఐదేళ్ల తర్వాత వచ్చేది బీఆర్ఎస్ మాత్రమేనని.. సీఎం అయ్యేది కేసీఆర్ అని స్పష్టం చేశారు. దేశంలో కాంగ్రెస్ మూడుసార్లు ఓడిందని.. మరి కాంగ్రెస్ ఖతం అయిపోయిందా? అంటూ ప్రశ్నించారు. 31 సాకులు చూపుతూ రుణమాఫీ చేయకుండా రేవంత్ రైతులను మోసం చేశారని విమర్శించారు. మంత్రి పదవులు నింపేందుకే రేవంత్‌కు హైకమాండ్ అనుమతి ఇవ్వట్లేదని.. విద్య, మైనారిటీ, పోలీసుశాఖలకు మంత్రులు, డిప్యూటీ స్పీకర్, చీఫ్‌విప్ లేరన్నారు. కేసీఆర్ పవర్‌ఫుల్ ఫైటర్, లీడర్ అని చెప్పారు. రేవంత్‌రెడ్డి చిల్లరమాటలు ఆపితే మంచిదని సూచించారు. ఓ మంత్రి గవర్నర్‌ని కలిశారని.. ఇంకో మంత్రి కాబోయే సీఎంనని సోషల్ మీడియాలో పెట్టుకుంటున్నారని అన్నారు. సీఎం చిట్‌చాట్‌లో మాట్లాడి కుర్చీకి ఉన్న గౌరవం తగ్గించారని మండిపడ్డారు. రేవంత్‌రెడ్డి అబద్దాలు చూసి గోబెల్స్ కూడా సిగ్గుపడుతారన్నారు. రేవంత్ మాట్లాడితే ఎక్కడ ఆ దుర్భాష విని పిల్లలు చెడిపోతారోనని.. ఇండ్లల్లో తల్లిద్రండులు టీవీలను బంద్ చేస్తున్నారని పేర్కొన్నారు. హైదరాబాద్‌కు మూడువైపులా సముద్రం ఉందంటారని.. అలా అయితే గోవా వెళ్లడం ఎందుకని జోకులు వేస్తున్నారన్నారు. రాజీవ్ కంప్యూటర్ కనిపెట్టాడని అంటాడని.. దిల్‌సుఖ్‌నగర్‌లో విమానాలు అమ్ముతారని.. రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉండీ ఇలా మాట్లాడుతూ పోతే.. గ్రూప్-1 పరీక్ష రాసేవాళ్లు ఏమైపోవాలని అన్నారు. తాను కొడంగల్‌లో ఒడితే రాజకీయ సన్యాసం తీసుకుంటానని.. సన్యాసం తీసుకోకుండా ఎంపీకి ఎందుకు పోటీశారని నిలదీశారు. శుద్ధమైన నదీ జలాలకు బీఆర్ఎస్ అనుకూలమని.. పేదల ఇండ్ల కూల్చివేతకు వ్యతిరేకమని క్లారిటీ ఇచ్చారు. కాళేశ్వరం మంచినీళు మూసీకి తీసుకురావాలన్నది కేసీఆర్ విజన్ అని తెలిపారు. కొండపోచమ్మ సాగర్ నుంచి మూసీకి నీళ్లు తెచ్చేందుకు కేసీఆర్ డీపీఆర్ చేశారన్నారు. రేవంత్ తప్పుడు విధానాలతో రియల్ ఎస్టేట్ పడిపోయిందని చెప్పారు. ఇతర రాష్ట్రాల్లో రియల్ ఎస్టేట్ పెరిగిపోతున్నా.. తెలంగాణలో మాత్రం ఎందుకు తగ్గుతోందని నిలదీశారు. హైడ్రా ఎఫెక్ట్‌తో రియల్ ఎస్టేట్ రంగం ధమాల్ ధమాల్ అయ్యిందన్నారు. రేవంత్ వైఫల్యాలను ఎండగడుతున్నందుకే తప్పుడు కేసులు పెట్టున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తప్పుడు కేసులతో తనను.. కేటీఆర్‌ను ఇరికించాలని చూస్తున్నారని ఆరోపించారు. తమపైనే కాకుండా ప్రశ్నించే గొంతులపైనా కేసులు పెడుతున్నారని మండిపడ్డారు. న్యాయస్థానాలపై తమకు నమ్మకం ఉందన్నారు. హైదరాబాద్‌లో 144 సెక్షన్ పెట్టడం తుగ్లక్ చర్య అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అవినీతి, దురాలోచనతోనే ఆర్ఆర్ఆర్‌కు రూ.35వేలకోట్ల ఖర్చు అని అంటున్నారని.. కేంద్రం ఫ్రీగా చేస్తున్నప్పుడు తెలంగాణ ప్రభుత్వం ఖర్చు చేయడం ఎందుకని నిలదీశారు. అలైన్‌మెంట్ మార్చాల్సిన అవసరం ఏంటో చెప్పాలని డిమాండ్ చేశారు. రేవంత్ ప్రభుత్వం 11 నెలల్లోనే రూ.85వేలకోట్ల అప్పులు చేసిందన్నారు. తొమ్మిదిన్నరేళ్ల బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి, మూలధన పెట్టుబడి, సంక్షేమ పథకాల కోసం చేసిన అప్పు రూ.4,26,499కోట్లు మాత్రమేనన్నారు. పదినెలల కాంగ్రెస్ పాలనలోనే రూ.85వేలకోట్ల అప్పులు తీసుకున్నట్లుగా క్లియర్‌గా ఉందని.. బడ్జెటేతర రుణాల వివరాలను తమకు చెప్పలేదని కాగ్ తన నివేదికలో చెప్పిందని గుర్తు చేశారు. అప్పుల వివరాలు ఎందుకు చెప్పడం లేదని.. ఎందుకు దాస్తున్నారని ప్రశ్నించారు. తీసుకున్న రుణాలను ఏం చేస్తున్నారని నిలదీశారు. రేవంత్‌కు ఫుట్‌బాల్ ఒక్కటే వచ్చని.. తనకు క్రికెట్ కూడా తెలుసునన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా గోల్ కొట్టేది.. వికెట్ తీసేది తామేనన్నారు. రేవంత్ బెదిరింపులకు ఇక్కడ ఎవరూ భయపడరని.. ప్రశ్నించే గొంతుక కేటీఆర్‌పై పగబడుతున్నారన్నారు. ఫార్ములా రేసింగ్‌పై ఏసీబీ విచారణ చేయనివ్వాలని.. ఇంకా ఏయే కేసులు పెడతారో చూస్తామన్నారు.

## తెలంగాణ సచివాలయం సెక్యూరిటీలో మార్పు

**- ప్రభుత్వం ఉత్తర్వులు జారీ**

**తొలి అక్షరం/హైదరాబాద్: అక్టోబర్ 30 :** సిఎం రేవంత్ భద్రత విషయంలో మార్పులు చేసిన పోలీస్ శాఖ సచివాలయం విషయంలోనూ మార్పులను చేపట్టింది. తెలంగాణ సచివాలయం వద్ద బందోబస్తు నిర్వహించే సెక్యూరిటీలో రాష్ట్ర ప్రభుత్వం కీలక మార్పులు చేసింది. ప్రత్యేక పోలీసు విభాగం నుంచి టీజీ ఎస్పీఎఫ్‌కు బాధ్యతలను అప్పగించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఏక పోలీసు విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బెటాలియన్ కానిస్టేబుళ్లు, వారి కుటుంబసభ్యులు ఆందోళన చేస్తున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. ఇంటెలిజెన్స్ హెచ్చరికల నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి సెక్యూరిటీని ఇప్పటికే మార్చేసింది. ఆర్మ్‌డ్ రిజర్వ్ పోలీసులతో ముఖ్యమంత్రి నివాసం వద్ద భద్రత కల్పిస్తున్నది. ఇప్పుడు సచివాలయం బందోబస్తు విషయంలోనూ ప్రత్యేక పోలీసు విభాగం నుంచి టీజీఎస్పీఎఫ్‌కు బాధ్యతలను బదిలీ చేసింది. కాగా, గతంలో ఎస్పీఎఫ్ పర్యవేక్షణలోనే సచివాలయ బందోబస్తు కొనసాగింది. కానీ కొత్త సచివాలయం నిర్మాణం తర్వాత స్పెషల్ పోలీసులకు బాధ్యత అప్పగించారు. ఇప్పుడు బెటాలియన్ కానిస్టేబుళ్ల ఆందోళన నేపథ్యంలో తిరిగి ఎస్పీఎఫ్‌కు సెక్యూరిటీ బందోబస్తు బాధ్యతను అప్పగించారు.

## కందికొండ జాతర ఏర్పట్లను పరిశీలిస్తున్న డోర్నకల్ ఎంఎల్ఎ డాక్టర్ రాంచందర్ నాయక్

**తొలి అక్షరం/మహబూబాబాద్ టౌన్, అక్టోబర్ 30:** నవంబర్ 15వ తారీఖున జరిగే కార్తీక పౌర్ణమి రోజు కందికొండ జాతర ఏర్పాటులను పరిశీలించి మరమ్మతులను త్వరగా చేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చిన ప్రభుత్వ విప్, డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్. రాంచందర్ నాయక్

## మహబూబాబాద్ నెహ్రూ సెంటర్ నుంచి పత్తిపాక రోడ్డు త్వరగా గతిన పూర్తి చెయ్యండి: ఎమ్ఎల్సి తక్కెళ్లపల్లి



**తొలి అక్షరం/మహబూబాబాద్ టౌన్, అక్టోబర్ 30:** మహబూబాబాద్ జిల్లాలోని నెహ్రూ సెంటర్ నుండి పత్తిపాక వరకు వేయాల్సిన రోడ్డు , సైడ్ కాలువ సెంట్రల్ లైటింగ్ పనుల ను వేగవంతం చేయాలని అధికారులకు సూచించిన ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్ రావుఈ కార్యక్రమం లో మహబూబాబాద్ మున్సిపల్ చైర్మన్ డాక్టార్ పాల్వాయి రామ్ మోహన్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న తదితరులుపాల్గొన్నారు.

## నర్సంపేట నర్సింగ్ కాలేజ్ ప్రిన్సిపాల్ సువత్సల, వైస్ ప్రిన్సిపల్ చంద్రకళ నియామకం



**తొలి అక్షరం/నర్సంపేట, అక్టోబర్30:** నర్సంపేట పట్టణంలోని స్థానిక మెడికల్ కాలేజ్ కు అనుబంధ నర్సింగ్ కాలేజ్ నూతన ఇంచార్జ్ ప్రిన్సిపాల్ గా సువత్సల నియమి తులయ్యారు.మరియు వైస్ ప్రిన్సిపాల్ గా చంద్రకళను నియ మించడం జరిగింది.ఈ సందర్భంగా బుధవారం మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ మోహన్ దాస్ ని మర్యాదపూర్వకంగా కలిసి పరిచయ కార్యక్రమాలను చేసుకోవడం జరిగింది ప్రిన్సిపాల్ మోహన్దాస్ వారి ఇరువురికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## పిడుగుపాటుకు యువకుడు బలి



**తొలి అక్షరం/చెన్నారావుపేట, అక్టోబర్ 30:** చెన్నారావుపేట మండల కేంద్రానికి అతికొద్ది దూరంలోనే అకస్మాత్తుగా పడిన పిడుగుపాటుకు కోనాపురం,కాల్ నాయక్ తండ గ్రామానికి చెందిన కొర్ర నాగరాజు 30 సంవత్సరాల వయసు గల యువకుడు పిడుగు పడి అక్కడికక్కడే మృతి చెందినారు, కుటుంబం మరియు, తండా వాసులు శోకసముద్రంలో మునిగినారు ఇప్పుడిప్పుడే అంచలంచలుగా ఎదుగుతూ కుటుంబాన్ని పోషించుకుంటూ జీవనం గడుపుతున్న కొర్ర నాగరాజు మృతి పలువురిని కలవరపరిచింది తన భార్య కుమారుడు రోధిస్తా ఉంటే అది చూసిన చుట్టుపక్కల ప్రజలు కన్నీరు మున్నీరుగా కంటతడి పెట్టినారు.మృతుని కుటుంబానికి ప్రభుత్వం ఆర్థిక సహాయాన్ని అందించి ఆదుకోవాలని తండ ప్రజలు, ప్రభుత్వ అధికారులను కోరినారు.

## దాడి చేసిన వ్యక్తులపై కేసు నమోదు....

**తొలి అక్షరం/బెల్లంపల్లి:** బెల్లంపల్లి మండలం బుచ్చయ్యపల్లికి చెందిన కచ్చ రాజ్ కుమార్ పై అతని భార్య, అత్త దాడి చేసినందుకు కేసు నమోదు చేసినట్లు రూరల్ సీఐ అబ్జాలుద్దీన్ తెలిపారు. గత ఆరు నెలలు క్రితం కుటుంబ గొడవల కారణంగా భార్య మనిషా ఆమె తల్లిదండ్రుల వద్దనే ఉంటుంది. బుధవారం ఉదయం ఫిర్యాదు దారుడు కూతురు తమ వద్దకు రాగా భార్య మనిషా, అతని అత్త చేయి చేసుకోవడంతో బాధితుడు ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.



## భీమా నాయక్‌ని కలిసిన కాంగ్రెస్ రాష్ట్ర నాయకురాలు విజయ బాయి.!



**తొలి అక్షరం/మహబూబాబాద్ టౌన్, అక్టోబర్ 30:** ప్రజా ఉద్యమాలరథసారథి,గిరిజన సంఘం వ్యవస్థాపకులు గుగులోతు ధర్మ నాయక్ ప్రథమ వర్ధంతి సందర్భంగా రాష్ట్ర స్థాయి గిరిజన సమ్మేళనంకు హాజరు అవ్వాలని బుధవారం మహబూబాబాద్ లో భీమా నాయక్ ఇంట్లో లిఆహ్వానం అందించిన విజయ బాయి మరియు ధర్మ నాయక్ తమ్ముడు భీమా.నాయక్ 5,6 నవంబర్ 2024 ఖమ్మం జిల్లాలో భక్త రామదాసు కళాక్షేత్రంలో భారీ బహిరంగ సభ కు లంబాడి హక్కుల పోరాట సంఘం ఎల్ హెచ్ పీఎస్ రాష్ట్ర కమిటీ తప్పకుండా హాజర అవ్వాలని విజయ బాయి ఆహ్వానం అందించారు. సుదీర్ఘంగా రెండు గంటల పాటు రాజకీయ అనుభవాలు, ప్రస్తుత రాజకీయ పరిణామాలు, భవిష్యత్తు కర్తవ్యాలపై విజయ బాయి చర్చించారు.విజయ బాయికి చిరు సత్కారం చేసిన భీమా నాయక్,రాందాస్ నాయక్ అనంతరం గుగులోతు కీర్తి శేషులు ధర్మ నాయక్ లి ఉద్యమ నేపథ్యం, పోరాట పటిమ గురించి, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోనే అనేకమంది గిరిజన నాయకులను,మార్క్సిస్టు పార్టీ కార్యకర్తలను, తయారుచేసిన గొప్ప నేత అని గుగులోతు భీమా నాయక్, విజయ బాయికి గుర్తు చేశారు.భీమా నాయక్ మాట్లాడుతూ ఈరోజు మా ఇంటికి ఆడపడుచు గుగులోతు ధర్మ నాయక్ కుమార్తె విజయ బాయి రావడం చాలా శుభదినం అని, ఈరోజు నేను రాష్ట్ర స్థాయిలో ఉద్యమం చేస్తున్న అంటే నా అన్న ధర్మానాయక్ గారు నాటిన విత్తనమే అని భీమా నాయక్ అన్నారు... వారి ఆశయ సాధన కోసం కృషి చేస్తూ, వామపక్ష ఉద్యమాలు నడిపిస్తున్నానని అన్నారు.నవంబర్ 5,6 తేదీలలో జరిగే గిరిజన సమ్మేళనానికి తప్పకుండా మా ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర కమిటీ హాజరవుతుందని తెలిపారు.అదేవిధంగా విజయ బాయి రాష్ట్రంలో ఉన్నత స్థాయికి ఎదిగి, గొప్ప ప్రజా నాయకురాలిగా అవ్వాలని దానికి మా సహకారం ఎల్లప్పుడూ వుంటుందని భీమా నాయక్ తెలిపారు.వారితో పాటు ఎల్ హెచ్ పీఎస్ నేతలు బాణోత్ రాందాస్ నాయక్,కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు రాందాస్ నాయక్,ఎల్ ఎస్ ఓ జిల్లా అధ్యక్షులు శివ వర్మ నాయక్,కొప్పుల కిరణ్,బాలు నాయక్ లు వున్నారు.

## జర్నలిస్టుల సంక్షేమమే టీయుడబ్ల్యూజే [ఐజేయు] లక్ష్యం ..

● చిత్త నూరి శ్రీనివాస్ జిల్లా అధ్యక్షులు



**తొలి అక్షరం/కేసముద్రం, అక్టోబర్ 30:** రాష్ట్ర వ్యాప్తంగా అర్హులైన జర్నలిస్టులకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇప్పించడంతోపాటు హక్కుల సాధన కోసం టీయుడబ్ల్యూజే ఐజేయు ముందుండి పోరాడుతుందని మహబూబాద్ జిల్లా అధ్యక్షుడు చిత్తనూరి శ్రీనివాస్, రాష్ట్ర జర్నలిస్టు హౌస్ సైట్స్, వెల్ఫేర్ కమిటీ మెంబర్ బండి సంపత్ కుమార్ అన్నారు. నెల్లికుదురు, ఇనుగుర్తి, కేసముద్రం మండలాల్లో బుధవారం వర్కింగ్ జర్నలిస్టుల నుండి ఇండ్ల స్థలాలు ఇండ్ల మంజూరు కోసం దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా కేసముద్రం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో జర్నలిస్టుల సంక్షేమం, అభివృద్ధి కోసం టి యు డబ్ల్యూ జే ఐ జే యు చేస్తున్న కృషిని వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా మండల స్థాయిలో, గ్రామీణ ప్రాంతాల్లో సేవలందిస్తున్న విలేకరులకు ఐజేయు కృషి వల్లనే అక్రిడేషన్ కార్డులు, బస్సు పాసులు లభించాయని గుర్తు చేశారు. రాష్ట్రంలో కొత్తగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలతో పాటు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడానికి ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, టి యు డబ్ల్యూ జే ఐ జేయు రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యాచరణ చేపట్టడం జరిగిందన్నారు ఇందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టుల నుంచి దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని చెప్పారు. త్వరలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సమాచార ప్రసార శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తో నిర్వహించే ఆత్మీయ సమ్మేళనంలో వర్కింగ్ జర్నలిస్టులకు తీపి కబురు లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జర్నలిస్ట్ వెల్ఫేర్, హౌజ్ సైట్స్ కమిటీ సభ్యుడిగా నియమితుడైన బండి సంపత్ కుమార్ ను, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చిత్తనూరి శ్రీనివాస్, గాడి పల్లి శ్రీహరి లను ఘనంగా సత్కరించారు.

## రోడ్డు విస్తరణ పనులు త్వరిత గతిన పూర్తి చేయాలి

● జిల్లా అధికారులకు ఎమ్మెల్సీ రవీందర్ రావు హెచ్చరిక

**తొలి అక్షరం/మహబూబాబాద్ టౌన్, అక్టోబర్ 30:** మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలో నెహ్రూ సెంటర్ నుండి పత్తిపాక వరకు టి ఎఫ్ ఐ డి సి నిధులు ఐదు కోట్ల నిర్మాణ వ్యయంతో ప్రతిష్టాత్మకంగా చేప ట్టిన రోడ్డు విస్తరణ పనులను ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్ రావు పరిశీలించి ఆ రోడ్డులో నివాసం ఉంటున్న ప్రజలు ఇట్టి రోడ్డును త్వరితగతిన పూర్తి చేయాలని పనులు అసంపూర్తిగా నిర్వహించడం వలన వాహనదారులు మరియు ఈ ప్రాంతంలో నివాసం ఉంటున్న ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని చేసిన అభ్యర్థన మేరకు ఎమ్మెల్సీ తక్షణం స్పందించి జిల్లా అడిషనల్ కలెక్టర్ లెనిన్ వత్సల్ టోపో మరియు మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ కౌన్సిలర్స్ మరియు మున్సిపాలిటీ కమిషనర్ డి ఈ మునిసిపాలిటీ టౌన్ ప్లానింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి రోడ్డు విస్తరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని హెచ్చరించడం జరిగింది. విస్తరణ పనులను అడ్డుకొంటూ కోర్టుకు వెళ్లిన వారిని ప్రజల అభ్యర్థన మేరకు మరియు పట్టణాభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని తక్షణం బేషరతుగా కేసులను విరమించుకోవాలని కోరినారు కాంట్రాక్టర్ తో చరవానిలో మాట్లాడి తక్షణం పనులు ప్రారంభించి త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించడం జరిగింది. రోడ్డు నిర్మాణ పనులలో ఎటువంటి ఆటంకాలు వచ్చిన నేను స్వయంగా పరిష్కరిస్తానని ప్రజలకు మరియు అధికారులకు ఎమ్మెల్సీ హామీ ఇవ్వడం జరిగింది.మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ మారినేని వెంకన్న మున్సిపాలిటీ అధికారులు కమిషనర్ నోముల రవీందర్ టౌన్ ప్లానింగ్ అధికారులు ప్రవీణ్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చిప్ప ఉపేందర్ మరియు మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొనడం జరిగింది



## సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ

● గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జక్కుల ఉప్పలయ్య యాదవ్..



**తొలి అక్షరం/నరసింహుల పేట, అక్టోబర్ 30:** మండలంలోని పడమటి గూడెం గ్రామానికి చెందిన చిమ్ముల దివ్య ఇటీవల కాలంలో అనారోగ్యానికి గురికాగా వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి డోర్నకల్ నియోజకవర్గ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ డాక్టర్ రాంచందర్ నాయక్ ఆధ్వర్యంలో 60 వేల రూపాయలు సహాయార్థం మంజూరు చేశారు. బుధవారం చెక్కును గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జక్కుల ఉప్పలయ్య యాదవ్ చేతుల మీదుగా దివ్య కు అందించారు. ఈ సందర్భంగా ఉప్పలయ్య యాదవ్ మాట్లాడుతూ ప్రజాపాలనే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని సుపరిపాలన అందించడంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలు క్రింది స్థాయిలో అమలుచేసి గ్రామాలను అభివృద్ధి దిశలో ప్రయాణించేలా ప్రతి కార్యకర్త కృషి చేస్తారని వారన్నారు.నాటి ఇందిరమ్మ కాలం నుండి నేటి వరకు కాంగ్రెస్ ప్రభుత్వం దేశంలో ఎన్నో సంస్కరణలు తీసుకు వచ్చిందని త్వరలోనే ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ కార్యక్రమం చేపడతామని నిరుపేదలకు లబ్ధి చేకూరేలా కృషి చేస్తామని వారి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు నూకల హరీష్ యాదవ్ జిల్లా యూత్ కాంగ్రెస్ నేత చిర్ర సతీష్ గౌడ్ గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మహబూబ్ పాషా కాంగ్రెస్ పార్టీ నేతలు గువ్వ వెంకన్న సోమిరెడ్డి ఉపేందర్ గౌడ్ కనకాచారి ప్రతాప్ రెడ్డి యాకయ్య రవి మధు కమలాకర్ నవీన్ రెడ్డి మల్లయ్య చిర్ర మధు గౌడ్ అరావాపెల్లి అశోక్ బషీర్ శివలింగం నరేష్ రెడ్డి తెప్ప యాకయ్య పెద్ద గొల్ల శీను రాములు సందీప్ రెడ్డి మహేష్ మైపాల్ లింగారెడ్డి నాగరాజు సత్తిరెడ్డి నగేష్ ఎంకన్న శ్యామ్ ఆవుల మధు తదితరులు పాల్గొన్నారు.

## విప్లవ సానుభూతిపరుడు బయ్యా వెంకన్నకు జోహార్లు

● భౌతికాయాన్ని సందర్శించి నివాళులర్పిస్తున్న న్యూడెమోక్రసీ నాయకులు



**తొలి అక్షరం/తిరుమలాయపాలెం అక్టోబర్ 30:** తిరుమలాయపాలెం మండలం బీరోలు గ్రామంలో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ సానుభూతిపరుడు బయ్య వెంకన్న ఈరోజు గుండెపోటుతో మరణించడం జరిగింది ఆయన భౌతికాయాన్ని సందర్శించి నివాళులర్పిస్తున్న న్యూడెమోక్రసీ పార్టీ శ్రేణులు ఈ సందర్భంగా పార్టీ మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్ నివాళులర్పించి మాట్లాడుతూ గ్రామంలో నాటి భూస్వామి దొర పెత్తందారి జయసింహారెడ్డి ఆగడాలకు వ్యతిరేకంగా అనేక ఉద్యమాలు జరిగాయి. ఆ ఉద్యమాలలో క్రియాశీలకంగా పని చేసినటువంటి వ్యక్తి భయ్యా వెంకన్న అని వారు అన్నారు నాటినుండి నేటి వరకు విప్లవ సానుభూతిపరుడుగా ఉంటూ గ్రామంలో జరుగుతున్న అన్యాయాలకు వ్యతిరేకంగా పోరాటం చేస్తూ నిలబడిన వ్యక్తి అని అటువంటి వ్యక్తి చనిపోవడం బీరోలు గ్రామానికి తీవ్ర నష్టమని వారు అన్నారు సారా ఉద్యమంలో మరియు పేదలకు ఇళ్ల స్థలాల కొరకు జరిగిన పోరాటంలో వెంకన్న నాటి ఉద్యమ సహచరులు గాదే మాధవరెడ్డి గారితో అడుగులో అడుగు వేస్తూ జరిగిన న్యూడెమోక్రసీ పోరాటంలో చాలా క్రియాశీలకంగా పని చేసినటువంటి వ్యక్తి అని వారు అన్నారు వెంకన్న మరణం విప్లవ పార్టీ శ్రేణులకు మరీ ముఖ్యంగా గ్రామానికి తీవ్ర నష్టంగా అని వారు అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ నాయకులు గొర్రెపాటి వీరస్వామి, అమ్మోజు బ్రహ్మాచారి, పట్టాభి, దశరథ,రామకృష్ణ,వెంకన్న తదితరులు నివాళులర్పించడం జరిగింది

## ఘనంగా బిట్స్ (అక్షర)స్కూల్లో ముందస్తు దీపావళి వేడుకలు




**తొలి అక్షరం/అక్టోబర్30,నర్సంపేట:** నర్సంపేట పట్టణంలోని బాలాజీ విద్యాసంస్థలు బిట్స్ లో భాగమైన అక్షర ద స్కూల్ పాఠశాలలో ముందస్తు దీపావళి పండుగను ఘనంగా జరిపారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ రెడ్డి ట్రెజరర్ వనజ హాజరయ్యారు.ఈ సందర్భంగా చైర్మన్ రాజంగా ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.. హిందూ మతంలో ముఖ్యమైన పండుగలలో దీపావళి ఒకటని చెడుపై మంచి విజయం సాధించినది.అనడానికి గుర్తుగా బాణాసంచ కాల్చి దీపావళి వేడుకలను జరుపుకోవడం జరుగుతుం దని,చీకటిని దూరం చేయడానికి వెలుగులు తెచ్చే పండగ అని, విజయాలకు ప్రతీఅని,దీపాలు పండుగను,గురించి తెలియజేయడంతో పాటు దాని యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించడం జరిగింది. అనంతరం విద్యార్థిని విద్యార్థులు శ్రీకృష్ణునితో కలిసి సత్యభామ నరకాసురుని వధించినటువంటి ఘట్టాన్ని ప్రదర్శనలు చేయడం జరిగింది. కార్యక్రమంలో విద్యాసంస్థల సెక్రటరీ రాజేశ్వర్రెడ్డి బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్ ప్రిన్సిపాల్ ఆర్ జ్యోతి,అక్షర స్కూల్ ప్రిన్సిపల్ భవాని,ఏవో సురేష్, ఉపాధ్యాయుల బృందం, మరియు విద్యార్థులు వారి యొక్క తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఎంజీఎం హై స్కూల్లో ముందస్తు దీపావళి వేడుకలు




**తొలి అక్షరం/గణపురం,30:** మండలంలోని చెల్పూర్ గ్రామంలోని ఎంజీఎం హైస్కూల్ లో బుధవారం ముందస్తు దీపావళి వేడుకలను ఘనంగా నిర్వహించారు. భారతీయ సంస్కృతికి ప్రతిబింబంగా వెలుగొందే పండుగల్లో దీపావళి ఒకటి. కులం, మతం, జాతి విభేదాలను విస్మరించి సమైక్యంగా జరుపుకునే క్రమంలో భాగంగా మట్టి ప్రమిదలతో దీపాలు వెలిగించి పాఠశాల ఆవరణమంతా దేదీప్యమానలంకరణ గా మార్చి, లక్ష్మీదేవి పూజ చేసి విద్యార్థులకు ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం లోకకంఠకుడైన నరకాసురుని అధర్మ కృత్యాలను అరికట్టడానికి ఆనాడు సత్యభామ సంహరించిన మాదిరి చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా నరకాసుర వధ నిర్వహించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ గ్యాదంగి సతీష్ మాట్లాడుతూ... దీపావళి అంటే "దీపాల వరుస" అని,చీకటిని పారద్రోలి అజ్ఞాన అంధకారాన్ని తొలగించి, జ్ఞానాన్ని ప్రకాశింపజేయడమని, దీపం దైవ స్వరూపమని, ప్రతి వ్యక్తి తన జీవితంలో సత్ప్రవర్తన అనే దీపాన్ని వెలిగించాలని తెలియజేసి, స్వీట్ల పంపిణీ తో పాటు, టపాసులు పేల్చారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు గ్యాదంగి తిరుపతి,గ్యాదంగి రమాదేవి, సిలువేరు శ్రీనివాస్, ప్రిన్సిపల్ మధుకర్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ సంబరాల్లో మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్

**తొలి అక్షరం/మహబూబాబాద్ టౌన్, అక్టోబర్ 30:** రాష్ట్ర ప్రభుత్వం ప్రజల పైన వేయాలనుకున్న 18500 కోట్లు విద్యుత్ చార్జీల భారాన్ని ఆపిన సందర్భాన్ని పురస్కరించుకొని ప్రజల తరఫున నేడు సంబరాలు చేయాలని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. పది సంవత్సరాల్లో ఏనాడు విద్యుత్ ఛార్జీలు పెంచని మన ప్రభుత్వానికి భిన్నంగా కేవలం 10 నెలలోనే 18500 కోట్ల రూపాయల విద్యుత్ ఛార్జ్ పెంపు ప్రతిపాదనను ప్రభుత్వం చేస్తే ప్రధాన ప్రతిపక్షాన వాటిని వ్యతిరేకించాలిని పబ్లిక్ హియరింగ్ లో పాల్గొని ఈ ఆర్ సి ని ఒప్పించగలిగామని కేటీఆర్ అన్నారు మొత్తం ఉమ్మడి రాష్ట్ర చరిత్ర నుంచి మొదలుకొని ఇప్పటిదాకా ప్రధాన ప్రతిపక్షం యొక్క వాదనలో సహితుకతను న్యాయాన్ని విని సంపూర్ణంగా చార్జీల పెంపు ప్రతిపాదనను ఈ ఆర్ సి తిరస్కరించడం ఇదే మొదటిసారి అని కేటీఆర్ అన్నారు ప్రధాన పక్షపక్షంగా ప్రజల గొంతు వినిపించిన ఇలాంటి సందర్భంగా చరిత్రత్మకం అన్నారు ప్రధాన ప్రతిపక్షంగా ప్రజల గొంతుకను వినిపించిన ఇలాంటి సందర్భం చరిత్ర చరిత్ర ఆత్మకం అన్నారు రాష్ట్ర ప్రజలపై అడ్డగోలుగా విద్యుత్ చార్జీలు పెంచాలని ప్రభుత్వం చేసిన ప్రయత్నాన్ని సరైన పద్ధతిలో శాస్త్రీయంగా ఈ ఆర్ సి ముందు ఉంచడంలో విజయం సాధించామన్నారు పార్టీ అధినేత కేసిఆర్ ఆదేశాల మేరకు స్వయంగా తనతో పాటు మాజీ విద్యుత్ శాఖ మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి ఇతర సీనియర్ నాయకులు రాష్ట్ర ఈఆర్ సిని కలిసి విద్యుత్ చార్జీల పెంపును ఆపాలని కోరామని ఆ తర్వాత జరిగిన ప్రజాభిప్రాయ సేకరణలో మాజీ మంత్రివర్యులు ప్రశాంత్ రెడ్డి మాజీ స్పీకర్ మధుసూదనా చారి పాల్గొని ప్రజల తరఫున వాదనలో గట్టిగా వినిపించామన్నారు తను స్వయంగా సిరిసిల్లలో జరిగిన విద్యుత్ చార్జీల పెంపు ప్రజాభిప్రాయ సేకరణలో పాల్గొని ప్రజల వాదనను ఏఆర్సి ఒప్పించడం జరిగిందని కేటీఆర్ గుర్తు చేశారు ఈ ఆర్ సి ప్రజల నుంచి వచ్చిన త్రివమైన వ్యతిరేకతను ప్రజాభిప్రాయ సేకరణను ప్రధాన ప్రతిపక్షంగా తాము వినిపించిన వాదాలను పరిగణంలోకి తీసుకొని ప్రజలపై భారీ విద్యుత్ ద్వారాన్ని మోపకుండా ప్రభుత్వాన్ని నియంతించిన తీరు గొప్పదే అన్నారు ప్రజలపై నా భారీ విద్యుత్ మోపకుండా ప్రజల పక్షాన నిలిచిన ఈ ఆర్ సి కి కూడా సందర్భంగా కేటీఆర్ ధన్యవాదాలు తెలిపారు ఈ సందర్భాన్ని పురుషులు ఉంచుకొని ప్రతి జిల్లా కేంద్రంలో పాటు నివేదిక వర్గ కేంద్రాలలో విద్యుత్ ఛార్జ్ పెంపును ఆపినందుకు ప్రజల తరఫున సంబరాలు చేయాలని కేటీఆర్ పిలుపునిచ్చారుఈ సందర్భంగా నేడు మహబూబాబాద్ నియోజకవర్గంలోని నేల్లీకుదురు మండలంలో సభా నిర్వహించి టపాసులు పేల్చి సంబరాలు జరిపారు మాజీ శాసనసభ్యులు సభ్యులు బానోత్ శంకర్ నాయక్ ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మండల పార్టీ ప్రెసిడెంట్ పిఎస్ సిఎస్ చైర్మన్ ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ మండల రైతు కోఆర్డినేటర్ మండల మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు మాజీ సర్పంచులు మాజీ ఉపసర్పంచ్ ప్రజాప్రతినిధులు గ్రామ పార్టీ అధ్యక్షులు ఉపాధ్యక్షులు పార్టీ యువజన నాయకులు రైతులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదలకు కరువైన ఆరోగ్యం

- నాడు నర్సంపేట మెడికల్ హబ్ సకల సౌకర్యాలతో రోగులకు వైద్యం
- నేడు మందు బిల్లలకు, ఐవీ సెట్లకు కరువైన వైనం
- ఎర్ర గోళి,పచ్చ గోళీ కి దిక్కులేని పరిస్థితి వచ్చింది
- నర్సంపేట ప్రాంత ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన దీపావళి కానుక ఇదేనా?
- పేద ప్రజలకు వైద్యం అందించడంలో జిల్లా మంత్రుల పర్యవేక్షణ లోపం స్పష్టంగా కనిపిస్తుంది
- పెద్ది సుదర్శన్ రెడ్డనర్సంపేట మాజీ శాసన సభ్యులు



**తొలి అక్షరం/నర్సంపేట, అక్టోబర్30:** నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుఆశీస్సులతో మాజీ వైద్య ఆరోగ్యశాఖ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు చొరవతో నర్సంపేటలో చరిత్రలో నిలిచి పోయే విధంగా మెడికల్ కళాశాల, జిల్లా హాస్పిటల్,డయాలసిస్ సెంటర్,బ్లడ్ బ్యాంక్ ,టీ డయాగ్నోస్టిక్స్ ఆర్టిపిసియర్ సెంటర్,ఆక్సిజన్ సెంటర్,లాంటి ఎన్నో ఆధునిక వైద్య సేవలు అందించాముగ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యం కొరకు 58 పల్లె దవాఖానాలు నిర్మించడం జరిగిందినేడు ప్రభుత్వ హాస్పిటల్ ను,పేద ప్రజల ఆరోగ్యాన్ని పట్టించుకున్నా నాథుడే లేడు పెద్దాసుపత్రి తో మెరుగైన వైద్యం లభిస్తుంది అనికున్నా ప్రజలకు నేడు నిరాశే మిగిలింది పెద్దా ఆసుపత్రిలో మందుల కొరతతో పేదల ప్రాణం గాల్లో దీంపగా మారింది రాష్ట్ర స్థాయిలో హెల్త్ హబ్ గా తీర్చిదిద్ద బడిన నర్సంపేట నేడు పేద ప్రజలకు వైద్యా సేవలను అందించడంలో కుట్రపూరితంగా వ్యవహరిస్తున్న గెలిచిన ప్రజా ప్రతినిధులు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, జిల్లా ఇన్చార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలు జిల్లా ఆసుపత్రి మెడికల్ కళాశాల ప్రారంభించడం జరిగింది.ప్రారంభోత్సవం ఆడంబర వేడుకగామిగిలిపోయిందిపర్యవేక్షణ కరువైందినేడు ఆసుపత్రి నందు మందు బిల్లలకు, ఐవి క్యాన్లు, సెట్లు కరువైనవి పాము కుట్టిన, తేలు కుట్టిన అందుబాటులో లేని సూదులు,మందులుకాంగ్రెస్ ప్రభుత్వం నర్సంపేట ప్రాంత ప్రజలకు దీపావళికి ఇచ్చిన కానుక ఇదేనా?నార్మల్ డెలివరీ లు చేయడంలో జాతీయ రాష్ట్ర స్థాయి గుర్తింపు పొందిన ఆసుపత్రి సీజనల్ వ్యాధులు,అంటువ్యాధులు బారినపడివచ్చిన రోగులకు బెడ్లు కరువైనాయి ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్తే ప్రైవేట్ ఆస్పత్రికి వెళ్ళండి అని చెప్పి పంపిస్తున్నారు చిన్నపిల్లలకు సిరప్ లు కావాలన్నా కూడా బయటికి పంపిస్తున్నారు కరోనా కష్ట కాలంలో కూడా ఆక్సిజన్ రెమిడీసివియర్ అందించిన హాస్పిటల్ నేడు ఎర్రగోళి,పచ్చ గోలి కోసం ఎదురుచూస్తుంది కేసిఆర్ ప్రభుత్వంలో వందల కోట్లతో నర్సంపేట హెల్త్ హబ్ గా తీర్చిదిద్దడం జరిగింది సీఆర్ కిట్టు న్యూట్రిషన్ కిట్టుతో వేలాది మంది పేద గర్భిణి మహిళలకు పురుడు పోసిన ఆసుపత్రి ఆనాడు నర్సంపేటకు వచ్చిన పేరు ఖ్యాతి ఇప్పుడు దెబ్బతింటుంది,ఆరోగ్యం అనేది కనుమరుగైపోయింది కాంగ్రెస్.నమ్మితేఅనారోగ్యమేఎర్రగోలి పచ్చ గోలికి దిక్కులేదుసాధారణ ప్రజలకు హాస్పటల్కి వచ్చే పేద ప్రజలకు ఇన్ పేషంట్ ఐ.పీ అవుట్ పేషంట్ ఒ.పి నిర్వహించడం లోవిఫలమైనాట్లుగా స్వయంగా అధికారులు తెలియ జేస్తున్నారు. పేదలకు మెరుగైన వైద్యం అందించడంలో అధికారులు కానీ గెలిచిన ప్రజా ప్రతినిదులు సమీక్ష సమావేశం నిర్వహించక పోవడం విడ్డూరం అంటూ స్థానిక మాజీ ఎమ్మెల్యే పెద్ది తెలియజేశారు.

## తాడిచెట్టు పైనుంచి జారిపడిన గీత కార్మికునికీ తీవ్ర గాయాలు



**తొలి అక్షరం/నెక్కొండ, అక్టోబర్ 30:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం కేంద్రానికి చెందిన దీక్షకుంట గ్రామం లో కళ్ళు గీసుకుంటూ జీవనోపాధి కొనసాగిస్తున్న పేద గౌడన్న తాటి చెట్టు పై నుండి పడిన గీత కార్మికుడు మేరుగు శివ కు తీవ్రగాయాలు తాటి చెట్టు ఎక్కుతుండగా ప్రమాదావశత్తు కాలు జరి కింద పడగా తీవ్రగాయాలు కాగా వరంగల్ ఎం జి ఎం కు తరలింపు, కత్తి మీద సాము లాంటి ఆకాశం పైకి ఎక్కి తాటి చెట్టు పైనుండి ఎలాంటి మండలు కొమ్మలు లేకుండా ఉండే తాటి చెట్టు ఎక్కి జీవనోపాధి కొనసాగిస్తున్న గౌడ్ అన్నలకు ప్రభుత్వం తప్పనిసరిగా సహాయ సహకారాలు అందించాలని కోరుకుంటున్న గ్రామ ప్రజలు మరియు దీక్షకుంట గౌడ సంఘ సభ్యులు మేరుగు విజయ్ కుమార్ గౌడ్, శ్రీనాథ్, పులి సుధాకర్ గౌడ్, పులి నవీన్ గౌడ్ సర్ సర్దార్ పాపన్నమోకు దెబ్బ గౌడ సంఘం నెక్కొండ మండల సభ్యులు అంబల రాంగోపాల్ గౌడ్, కక్కెర్ల నాగయ్య గౌడ్, కారంగుల సురేష్ గౌడ్, కక్కెర్ల అనిల్ కుమార్ గౌడ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బీసీ సంఘం నర్సంపేట నియోజక వర్గ అధికార ప్రతినిధిగా కోడి అశోక్ కుమార్ యాదవ్

- నియామక పత్రాన్ని అందజేస్తున్న డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్



**తొలి అక్షరం/నర్సంపేట, అక్టోబర్30:** ఖానాపురం మండలంబుధరావుపేట గ్రామానికి చెందిన కోడి అశోక్ కుమార్ యాదవ్ ను బీసీ సంక్షేమ సంఘం నర్సంపేట నియోజకవర్గ అధికార ప్రతినిధిగా నియమిస్తు న్నట్లువరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ కోడి అశోక్ కుమార్ కు నియామక పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా కోడి అశోక్ కుమార్ మాట్లాడుతూ.. నియోజకవర్గంలో కుల వృత్తులుగా వేరైనా బీసీ లుగా మనమంతా ఒక్కటేననే నినాదంతో ఐక్యంగా ఒక్కటి కావడం కోసం నా వంతు కృషి చేస్తానని అన్నారు. అదే విధంగా నాపై నమ్మకంతో నియోజకవర్గ అధికార ప్రతినిధి గా నియమించిన జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మరియ నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ తో పాటు నాకు సహకరించిన జిల్లా ప్రధాన కార్యదర్శి నందగిరి రజనీకాంత్, ఖానాపూర్ మండల అధ్యక్షుడు గంద్రాతి శ్రీనివాస్,నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షుడు మద్దెల శ్యామ్ కుమార్ యాదవ్ లకు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

## నర్సంపేట డఫోడిల్స్ పాఠశాలలో కాలుష్య రహిత దీపావళి పై అవగాహనా కార్యక్రమం

- వెలుగుల పండగ దీపావళిని ప్రకృతిహితంగా జరుపుకుందాం
- చింతల నరేందర్ డఫోడిల్స్ పాఠశాల అధినేత
- పర్యావరణహిత బాణసంచాలే మేలు




**తొలి అక్షరం/నర్సంపేట, అక్టోబర్30:** నర్సంపేట పట్టణంలోని స్థానిక డఫ్ బిల్స్ పాఠశాలలో వినూతనంగా వెలుగుల పండగ దీపావళిని ప్రకృతిహితంగా జరుపుకుందాం అని డఫోడిల్స్ (సి.బి.ఎస్. సి) పాఠశాల అధినేత చింతల నరేందర్ అన్నారు.బుధవారం నర్సంపేట పట్టణ కేంద్రంలోని డఫోడిల్స్ (సి.బి.ఎస్.సి)పాఠశాలోని అధినేత చింతల నరేందర్ ఆధ్వర్యంలో కాలుష్య రహిత దీపావళి అంటి క్రాకర్స్ పై అవగాహనా సదస్సు ఏర్పాటు చేసిపాఠశాలఉపాధ్యాయ బృందం విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించి ప్రతి ఒకరికి అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా పాఠశాల అధినేత చింతల నరేందర్ మాట్లాడుతూ..ప్రకృతి మనుషులను విడదీయరాని అనుబంధం మనం ఏం చేసినా పర్యావరణ హితంగా ఉండాలని కాలుష్యం మరింత పెంచేలా బాణసంచా కాలిస్తే మన మనుగడకే ముప్పు వాటిల్లే ప్రమాదముంది.రణగొణ ధ్వనులతో కూడిన బాణాసంచా పేలుళ్లతో వృద్ధులు, దీర్ఘకాలిక రోగులకు తీవ్రఇబ్బందులుంటాయి. చిన్నారులు,గర్భిణుల కు భద్రత ఇవ్వాలన్నా పర్యావరణహిత బాణసంచాలే మేలు అని ప్రతి ఒక్కరు కాలుష్య రహిత దీపావళి జరుపుకోవాలని అవగాహన కల్పించారు.అనంతరం అధ్యాపక బృందానికి,విద్యార్థినీ, విద్యార్థులకు,వారి తల్లిదండ్రులకు, దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమం లో పాఠశాల సెక్రటరీ సాయి కీర్తన రోహిత్,ప్రధానోపాద్యాయులు అజీముద్దీన్,ఉపప్రధానోపాధ్యాయులుసి. హెచ్ రీటా,హెచ్.ఆర్. డి విజయలక్ష్మి ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## భూగర్భ జలాల వినియోగం, రీఛార్జ్ పద్ధతులపై అవగాహన సదస్సు

- జిల్లా భూగర్భ జల అధికారి బాలు



**తొలి అక్షరం/తిరుమలాయపాలెం అక్టోబర్ 30:** సహజ వనరులలో అతి ముఖ్యమైన మరియు జీవన కోటికి ప్రాణాధారమైనటువంటి నీటిని పొదుపుగా ఉపయోగించాలని వివిధ వనరులకు ప్రత్యామ్నాయులు ఉన్నాయి కానీ నేటికీ ప్రత్యామ్నాయం లేదని మండల పరిషత్ అభివృద్ధి %ాఖ% సిలార్ అధికారి హెచ్చరించారు యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ (ఎయిడ్) మరియు జిల్లా భూగర్భ జల శాఖ వారి ఆధ్వర్యంలో స్థానిక పిండిప్రోలు ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు భూగర్భ జలాల వినియోగం నిర్వహణ పెంపుదల మరియు రీఛార్జ్ పద్ధతులపై అవగాహన సదస్సును ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి మండల పరిషత్ అభివృద్ధి అధికారి %ాఖ% శిలార్ ముఖ్య అతిథిగా విచ్చేసి నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమి మీద లభ్యమయ్యే జల వనరులలో 97% పైగా సముద్ర జలం 2.8% శుద్ధ జలం గా లభిస్తుంది ఈ శుద్ధ జలాన్ని మనము పొదుపుగా జాగ్రత్తగా వినియోగించకపోతే భావితరాలకు నీటిని అందించలేమని హెచ్చరించారు మండలంలో 17 వేలకు పైగా ఇల్లు ఉన్నాయని కానీ కేవలం 6000 ఇండ్లలో మాత్రమే ఇంకుడు గుంతలను నిర్మించారని మిగతా అందరూ కూడా దయచేసి సాధ్యమైనంత తొందరగా స్థానిక గ్రామపంచాయతీ సెక్రటరీ గారికి దరఖాస్తు ఇస్తే ఉచితంగా ఇంకుడు గుంతను నిర్మించి ఇస్తామని మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు మరో అతిధి మండల తహసిల్దార్ రామకృష్ణ మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే బాల బాలికలు నీటి వినియోగంపై పొదుపుపై అవగాహన కలిగి ఉండాలని భూగర్భ జలాల పెంపునకై తమ వంతు బాధ్యతగా తమ తమ కుటుంబాలలో అందరికీ అవగాహన కల్పించి గ్రామాలను జల సంరక్షణ కొరకు పాటుపడేలా చూడాలని కోరారు జిల్లా భూగర్భ జల అధికారి బాలు గారు మాట్లాడుతూ ఇంటి ప్రాంగణంలో ఉద్యానవనాలలో మరియు రోడ్డుకు పక్కన రీఛార్జ్ గుంటలు సేద్యపు గుంటలు కందకాల నిర్మించుకోవాలని అలాగే ఇంటి పైకప్పు రోడ్డుపై పడిన వర్షపు నీటిని రీఛార్జ్ గుంటల ద్వారా కందగాలకు మళ్లించాలని కోరారురైతులు విరివిగా చెట్లని పెంచాలని దీనివల్ల పర్యావరణం రక్షించడమే కాక నేల పోరడు ఎక్కువ నీటిని పీల్చుకోనేలా వరద ప్రవాహాన్ని వేగాన్ని నిరోధించేలా తోడ్పడతాయని తెలిపారు బిందు బిందు సేద్యం లాంటివి అనగా డ్రిప్పులు స్ప్రింక్లర్లు ఇలాంటి వాడడం వల్ల తక్కువ నీటితో ఎక్కువ పంటల పండించుకోవడానికి ఆస్కారం ఉంటుందని తెలిపారు యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ డైరెక్టర్ వాణి హరి ప్రసాద్ మాట్లాడుతూ ఆర్ అండ్ కంట్రీస్లో వినియోగించే నీటిని కూడా కొనుక్కోవాలని మన భారత దేశంలో అలాంటి వ్యవస్థ లేదు కనుక విచ్చలవిడిగా నీరు వాడుతున్నారని కానీ మన భవిష్యత్ తరాలకు నీరు అనేది ప్రాధాన్యం కనుక పొదుపుగా నీరు వారినట్లయితే భవిష్యత్ తరాలకు మనం ఇచ్చే కానుకగా ఉంటుందని తెలిపారుఅనంతరం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా భూగర్భ జలాల వినియోగము నీటి కొరత లభ్యత రీఛార్జ్ పద్ధతులపై విద్యార్థులకు అవగాహన కల్పించారుఈ కార్యక్రమంలో కళాశాల ప్రధానాచార్యులు శ్రీనివాసరావు భూగర్భ జల శాఖ అధికారులు విష్ణు , నరేష్ ధరమ్ సింగ్, యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ కోఆర్డినేటర్స్ శ్రీనివాస్ రాజేష్ మరియు టీం సభ్యులు భాస్కర్ కుటుంబరావు కళాశాల అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## అప్పుల బాధ తట్టుకోలేక పురుగుల మందు తాగి చనిపోయిన వృద్ధుడు...



**తొలి అక్షరం/తోరూర్ రూరల్, అక్టోబర్ 30:** తొర్రూర్ మండలం పోలపల్లి గ్రామానికి చెందిన పందుల వెంకటేశ్వర్లు తండ్రి పేరు ఎర్రసాయిలు 55 సంవత్సరాలు గల అతను తన వ్యవసాయ నీటి గురించి నాలుగు బోర్లు వేయడం అవి ఫెయిల్ అవ్వడం అదేవిధంగా అతని యొక్క గొర్రెలకు వ్యాధి సోకి చనిపోవడం ఇలా మృతునికి 9,60,000 వరకు అప్పు అవడం చేత మృతుడు మానసిక ఆందోళనకు గురై అప్పులు ఎలా తీర్చాలనే భాదతో నిన్నటి రోజున ఉదయం 10 గంటల సమయంలో పురుగుల మందు తాగగా హనుమకొండలోని శ్రీ కాకతీయ కిడ్నీ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ నందు చికిత్స పొందుతూనిన్నటి రాత్రి 10 గంటల సమయంలో చనిపోయాడు అని మృతిని కొడుకు పందుల వినోద్ కుమార్ తొర్రూర్ పోలీస్ స్టేషన్లో ఇచ్చిన పిర్యాదు మేరకు స్థానిక ఎస్సై జీ ఉపేందర్ కేసు నమోదు చేయడం జరిగింది.

## మాజీ మంత్రి ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్ సహకారంతో చెక్కుల పంపిణీ

- బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ బండ బిక్షం రెడ్డ



**తొలి అక్షరం/నరసింహుల పేట, అక్టోబర్ 30:** ఎమ్మెల్సీ మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ సహకారంతో మండలంలోని బి ఆర్ ఎస్ మాజీ సర్పంచ్ సీనియర్ నాయకులు బండ బిక్షం రెడ్డి గారి చేతులు మీదుగా సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసినారు లబ్ధిదారులు కొమ్ములవంచ రూపుల తండా గుగులో మంగ్య వెలిశాల సోమయ్య వెలిశాల ఐలమ్మ పి భద్రమ్మ గార్లకు అందజేసినారు ఈ కార్యక్రమంలో సంకపల్లి నరసింహారెడ్డి భూక్య వీరన్న మడుపు సోమనర్సయ్య చారి మిరియాల వెంకన్న మంచినీళ్ల శ్రీనివాసరెడ్డి అల్వాల నవీన్ గ్రామ పార్టీ అధ్యక్షులు కొండబత్తిని జగదీశ్వర్ తదితరులు పాల్గొన్నారు

## దీపావళి శుభాకాంక్షలు తెలియజేసిన టెస్కాబ్ చైర్మెన్ రవీందర్ రావు



**తొలి అక్షరం/హనుమకొండ ప్రతినిధి: అక్టోబర్ 30 :** దీపావళి పండుగను పురస్కరించుకుని ప్రభుత్వ ప్రధాన సలహాదారు (ముఖ్యమంత్రి వ్యవహారాలు) వేం నరేందర్ రెడ్డిని, మాజీ డిసిసిబి చైర్మన్ తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ని, భూపాలపల్లి, వర్ధన్నపేట ఎమ్మెల్యేలు గండ్ర, కేఆర్ నాగరాజుతో కలిసి తెలంగాణ రాష్ట్ర కో-ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నెని రవీందర్ రావు శుభాకాంక్షలు తెలియజేశారు.



## సమాజంలో వెనుకబడిన వర్గాల ప్రజలు ప్రభుత్వ సంక్షేమ పథకాలతో అభివృద్ధి చెందాలి

• నెక్కొండ మండల ఆర్ఐ,హంస నరేందర్



**తొలి అక్షరం/నెక్కొండ, అక్టోబర్ 30:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని అలంకాని పేట గ్రామం పంచాయతీలో పౌర హక్కుల దినోత్సవం నిర్వహించడం జరిగింది. ప్రభుత్వ సంక్షేమ పథకాలతో అభివృద్ధి చెందాలి అని నెక్కొండ మండల ఆర్,ఐ, హంస నరేందర్ గ్రామ ప్రజలకు తెలియజేయడం జరిగింధి. అలంకానిపేట గ్రామంలో పౌర హక్కుల దినోత్సవ కార్యక్రమాన్ని గ్రామంలోని ఎస్సీ కాలనీలో గ్రామపంచాయతీ కార్యదర్శిబి,మధు అధ్యక్షతన ఏర్పాటు చేయగా ముఖ్యఅతిథిగా రెవెన్యూ ఇన్స్పెక్టర్ హంస నరేందర్ హాజరై మాట్లాడుతూ ప్రతి పౌరుడు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్విని చేసుకోవాలని, ప్రశ్నించే విధానాన్ని అలవర్చుకోవాలని, హక్కులను సాధించుకొని అభివృద్ధి చెందాలని హక్కులతో పాటు బాధ్యత కలిగి ఉండాలన్నారు, సమ సమాజ నిర్మాణంలో అంటరానితనం రూపుమాపి సమానత్వం కొరకు సామాజిక చైతన్యం పొందాలన్నారు, అనంతరం పౌరాకుల ప్రతిజ్ఞ చేయడం , అంటరానితనం నిర్మించడంలో భాగంగా సహపంక్తి భోజనం ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు మరియు విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు మా%శీ%కాల యాదగిరి, తెలంగాణ ఉద్యమకారుడు శ్రీనివాస్ నాయక్, ఏ ఈ ఓ సిహెచ్ రఘుపతి, సీసీ ఏకాంబరం, హెచ్ డబ్ల్యు ఓ రాజేంద్రప్రసాద్, అంగన్వాడీ టీచర్స్ కే పద్మ,జి మంజుల, ఈ జి ఎస్ ఈ సి రజిత, ఆశ వర్కర్ సరోజ, జూనియర్ అసిస్టెంట్ రాజేష్,అంబేద్కర్ సంఘం గౌరవ అధ్యక్షులు కొమ్ము కార్తీక్, గ్రామ శాఖ అధ్యక్షులు అన్వేష్, మాజీ సర్పంచ్ ఇడంపాక ప్రకాశం, గ్రామపంచాయతీ సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

## తిరుమలాయపాలెం మండల కాంగ్రెస్ అధ్యక్షులు బెల్లం శీనన్న జన్మదిన వేడుకలు



**తొలి అక్షరం/తిరుమలాయపాలెం, అక్టోబర్ 30:** తిరుమలాయపాలెం మండల వ్యాప్తంగా బెల్లం శ్రీనన్న జన్మదిన వేడుకలను నాయకులు కార్యకర్తలు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఆయన ఆయురారోగ్యాలతో ఉండాలని హస్తం పార్టీ బలోపేతం కోసం ఆ భగవంతుడు మరింత బలం చేకూర్చాలని నేతలు కోరుకున్నారు. జై కాంగ్రెస్, జై శ్రీనన్న అంటూ నినాదాలు చేశారు. బెల్లం శ్రీనన్న పుట్టిన రోజు వేడుకలను ఆయన అభిమానులు ఘనంగా జరుపుకున్నారు. ఊరూవాడా కేకులు కట్ చేసి తమ అభిమాన నేతకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ సామాజిక మాధ్యమాలలో పోస్టులతో హొరెత్తిస్తున్నారు. దీంతో 'హ్యాపీబర్త్? డే ప్యూర్ లీడర్ "హ్యాష్ ట్యాగ్ ట్రెండింగ్ అవుతోంది. పుట్టినరోజు వేడుకలనుహాజరు అయిన శ్రీనన్న తిరుమలాయపాలెం బస్టాండ్ సెంటర్ లో కేక్ కట్ చేసి అభిమానులతో జన్మదిన వేడుకలను జరుపుకున్నారు అనంతరం కొక్కిరేణి, ఎర్రగడ్డ గ్రామంలో నిర్వహించిన పుట్టినరోజు వేడుకల్లో శ్రీనన్న పాల్గొని ఆయన అభిమానుల మధ్య కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు బెల్లం శ్రీనన్న చిత్రపటంతో ర్యాలీ చేశారు. శ్రీనన్న జన్మదిన సందర్భంగా కొక్కిరేణి గ్రామంలో పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు అభిమాన నేతకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో ఆలయంలో పార్టీ నేతలు శ్రీనన్న పేరుతో పేరుతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. యువత ఆధ్వర్యంలో భారీ ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించారు. మద్దులపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ నల్లమల్ల ప్రతాప్ మాజీ ఎంపీపీ కోప్పుల అశోక్ చింతలపూడి రాము గద్దల వెంకటయ్య బెల్లం శ్రీధర్ గోవింద ఉప్పలయ్య గుంతేటి వెంకటేశ్వర్లు గుండుమల్ల కార్తీక్ ఉండమల్ల మోహన్ రావు మాజీ సర్పంచ్ గడ్డి కొప్పుల రాజు నల్లబెల్లి లింగయ్య షేక్ నజీర్ గుంతేటి అంజి గుంతేటి వీరబాబు ఉడుగు ఉపేందర్ ఏ లకొండ శ్రీనివాసరావు షేక్ ఇస్మాయిల్ ఖాదర్ బాబు గుంతేటి వీరబాబు ఎలకొండ శీను తదితరులు పాల్గొన్నారు.


## చిన్నారి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ జడ్పీటీసీ పులి తిరుపతిరెడ్డి



**తొలి అక్షరం/టేకుమట్ల,అక్టోబర్ 30:** టేకుమట్ల మండలంలోని రాఘవపూర్ గ్రామానికి చెందిన దంద్ర రమేష్ కూతురు మహాలక్ష్మి తీవ్ర అనారోగ్యంతో హైదరాబాదులోని రెయిన్బో చిల్డ్రన్ మెడికేర్ హాస్పిటల్ కి చికిత్స నిమిత్తం తీసుకెళ్లగా ఈ విషయాన్ని తెలుసుకొని టేకుమట్ల మాజీ జడ్పీటిసి పులి తిరుపతి రెడ్డి హైదరాబాదులోని బంజర హిల్స్ హాస్పిటల్ కి వెళ్లి చిన్నారిని పరామర్శించి ఆర్థిక సాయం అందించి చిన్నారి తండ్రి కి అండగా ఉంటామని భరోసా కల్పించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కూర వెంకట్ రాజిరెడ్డి రెడ్డి మరియు దూబల భాస్కర్ పాల్గొన్నారు

## రాష్ట్ర ప్రజలకు,టీవైజెఎఫ్ యునియన్ సభ్యులకు దీపావళి శుభాకాంక్షలు

• టీవైజెఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు సీనియర్ జర్నలిస్ట్,డాక్టర్ తనుగుల జితేందర్ రావు



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి. సైదులు),అక్టోబర్30:** తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో ఉన్న టివైజెఎఫ్ జిల్లా అధ్యక్షులకు,మండల అధ్యక్షులకు, కార్యవర్గ సభ్యులకు,నాయకులకు, సభ్యులకుటీవైజెఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు సీనియర్ జర్నలిస్ట్,డాక్టర్ తనుగుల జితేందర్ రావు దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సంద్భంగా ఆయన మాట్లాడుతూ....ఈ దీపావళి మన అందరి కుటుంబాల్లో దివ్యమైన వెలుగులు వెలిగించి ఆ లక్ష్మీదేవి తమ యూనియన్ సభ్యులతో పాటు ప్రతి ఇంట్లో ప్రనవిల్లాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు ఆయన చెప్పారు.

## తెలంగాణ చౌక్‌లో కేటీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన బిఆర్ఎస్ నేతలు...

**తొలి అక్షరం/కరీంనగర్, అక్టోబర్ 30 :** రాష్ట్ర ప్రభుత్వం ప్రజల పైన వేయాలనుకున్న (18,500) విద్యుత్ చార్జీల భారాన్ని ఆపిన సందర్భాగా ప్రజల తరపున బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు కరీంనగర్ బిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులు చల్ల హరి శంకర్ ఆధ్వర్యంలో తెలంగాణ చౌక్‌లో కేటీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి సంబరాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నగర పార్టీ అధ్యక్షులు చల్ల హరి శంకర్ మాట్లాడుతూ పది సంవత్సరాల్లో ఏనాడూ విద్యుత్ చార్జీలు పెంచని మన ప్రభుత్వానికి భిన్నంగా కేవలం పది నెలల్లోనే (18,500) కోట్ల రూపాయల విద్యుత్ ఛార్జీల పెంపు ప్రతిపాదనలను ప్రభుత్వం చేస్తే ప్రధాన ప్రతిపక్షంగా వాటిని వ్యతిరేకించడం జరిగిందని,మొత్తం ఉమ్మడి రాష్ట్ర చరిత్ర నుంచి మొదలుకొని ఇప్పటిదాకా ప్రధాన ప్రతిపక్షం యొక్క వాదనలోని సహేతుకతను, న్యాయాన్ని విని సంపూర్ణంగా చార్జీల పెంపు ప్రతిపాదనలను ఈ ఆర్ సి తిరస్కరించడం ఇదే మొదటిసారి అన్నారు.ప్రధాన ప్రతిపక్షంగా ప్రజల గొంతుకను వినిపించిన ఇలాంటి సందర్భం చారిత్రాత్మకం అన్నారురాష్ట్ర ప్రజల పైన అడ్డగోలుగా విద్యుత్ చార్జీలు పెంచాలని ప్రభుత్వం చేసిన ప్రయత్నాన్ని సరైన పద్ధతిలో శాస్త్రీయంగా ఈ ఆర్ సి ముందు ఉంచడంలో విజయం సాధించామన్నారు. పార్టీ అధినేత కేసిఆర్ ఆదేశాల మేరకు స్వయంగా రాష్ట్ర ఈఆర్సీ నీ కలిసి విద్యుత్ చార్జీల పెంపును ఆపాలని కోరడం జరిగిందని తెలిపారు. ఈ ఆర్ సి ప్రజల నుంచి వచ్చిన తీవ్రమైన వ్యతిరేకతను, ప్రజాభిప్రాయ సేకరణను, ప్రధాన ప్రతిపక్షంగా బిఆర్ఎస్ పార్టీ వినిపించిన వాదనలను పరిగణలోకి తీసుకొని ప్రజల పైన భారీ విద్యుత్ భారాన్ని మోపకుండా ప్రభుత్వాన్ని నియంత్రించిన తీరు గొప్పది అన్నారు.ప్రజల పైన భారీ విద్యుత్ భారం మోపకుండా ప్రజల పక్షాన నిలిచిన ఈ ఆర్ సి కి కూడా ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ తరఫున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జంగిలి సాగర్, దిండిగాల మహేష్, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పొన్నం అనిల్ గౌడ్, నగర ప్రధాన కార్యదర్శి గడ్డం ప్రశాంత్ రెడ్డి, మైనార్టీ అధ్యక్షులు షౌకత్, ప్రధాన కార్యదర్శి వాజిత్, బిఆర్ఎస్వి నగర అధ్యక్షులు బొంకూరి మోహన్ పార్టీ డివిజన్ అధ్యక్షులు పార్టీ డివిజన్ ఇంచార్జిలు నాయకులు, కార్యకర్తలు శ్రేణులు పాల్గొన్నారు.

## ఘనంగా సన్మానించి, వీడ్కోలు పలికిన కరీంనగర్ అడిషనల్ డీసీపీ ఏ.లక్ష్మినారాయణ



**తొలి అక్షరం/కరీంనగర్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 30:** కరీంనగర్ కమీషనరేట్ సీసీఎస్ లో పనిచేస్తూ పదవీకాలం ముగిసిన ఏఎస్సై మహమ్మద్ గౌస్ ఖాన్, 41 సంవత్సరాలు సుదీర్ఘ కాలంపాటు పోలీసు శాఖకు సేవలందించి బుధవారంనాడు పదవి విరమణ పొందారు. పదవి విరమణ పొందుతున్న ఏఎస్సై గౌస్ ఖాన్ కి అడిషనల్ డీసీపీ చేతుల మీదుగా పూలమాలవేసి శాలువాతో సత్కరించారు. వారికి జ్ఞాపిక అందచేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ ఏ.లక్ష్మీనారాయణతో పాటుగా రిజర్వు ఇన్స్పెక్టర్ శ్రీధర్ రెడ్డి, ఉమ్మడి కరీంనగర్ జిల్లా పోలీస్ (సంక్షేమం) అసోసియేషన్ అధ్యక్షులు ఎస్సై మామిడాల సురేందర్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## తెలుగు ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు

• తొలి అక్షరం ఎడిటర్ డాక్టర్ పస్తం సైదులు



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి,అక్టోబర్30:** దీపావళి పండుగ ప్రతి ఒక్కరి జీవితంలో ఆశ,ఆనందం అభ్యుదయాన్ని నింపి,ప్రతి ఒక్కరికీ ప్రతి రోజు మరింత ప్రత్యేకంగా మారాలని కోరుకుంటూ..ఈ పండుగ సమయంలో చీకట్లను నిశ్శబ్దంగా తరిమి, మీరు మీ ఇంటిలో వెలుగుల పండుగ జరుపుతూ ప్రతి ఒక్కరి కుటుంబానికి సిరిసంపదలు,సుఖ శాంతులు తెచ్చేలా ఈ దీపావళి ఆనందంగా అందరూ జరుపుకోవాలని మనసారా కోరుకుంటున్నాను.తెలుగు ప్రజలకు ,తొలి అక్షరం పాఠకులకు దీపావళి శుభాకాంక్షలు

## ఆర్యవైశ్య మహిళా విభాగం ఆధ్వర్యంలో పేదలతో కలిసి చేసుకున్న దీపావళి సంబరాలు...

**తొలి అక్షరం/కరీంనగర్, అక్టోబర్ 30 :** కరీంనగర్లో జిల్లా ఆర్యవైశ్య మహాసభ మరియు మహి ళా విభాగం ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా దీపావళి వేడుకలు కూలీ పని చేసుకునే గుడిసె ప్రాంతాల్లో నివసించే వారితో దీపావళి సంబరాలు చేసుకోవడం జరిగింది. మహి ళలకు పిల్లలకి చీరలు డ్రెస్సులు టపాకాయలు స్వీటు కార పంచి వారితో దీపావళి వేడుకలు చేసు కోవడం చాలా సంతోషంగా ఉంది.మహిళా విభాగ అధ్యక్షురాలు చకిలం స్వప్న శ్రీనివాస్ లక్ష్మి రాధిక పాల్గొనడం జరిగింది ప్రతి పండగ ఈలా నిరుపేదలతో చేసుకోవడం చాలా సంతోషంగా ఉంది.


## పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా చట్టాలపై ప్రజలకు అవగాహన సదస్సు

**తొలి అక్షరం/చిట్యాల అక్టోబర్ 30 :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలంలోని కొత్తపేట గ్రామంలో ఎస్సీ కాలనీలో పౌర హక్కుల దినోత్సవ సందర్భంగా కార్యక్రమం ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన సదస్సు కల్పించిన చిట్యాల తాసిల్దార్ హేమ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీలపై ఎవరైనా కులం పేరుతో దూషిస్తే చట్టపరమైన చర్యలు ఉన్నాయని అలాగే కుల మతాలకు అతీతంగా కలిసిమెలిసి సమిష్టిగా ఉండాలని ప్రతి ఒక్కరు రాజ్యాంగం కల్పించిన హక్కులపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు ఈ కార్యక్రమంలో రాజు.పోలీస్ సిబ్బంది మరియు రెవెన్యూ శాఖ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు



## దీపావళి శుభాకాంక్షలు

• ఫెడరేషన్ అఫ్ ఎల్పిజి డిస్ట్రిబ్యూటర్స్ అఫ్ ఇండియా జాతీయ అధ్యక్షులు పివి రావు



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి. సైదులు),అక్టోబర్30:** శ్రేయోభిలాషులకు,రాజకీయ నాయకులకు, క్రీడాకారులకు, బంధుమిత్రులకు,ప్రభుత్వ అధికారులకు,అనధికారులకు,మన భరతమాత ముద్దు బిడ్డలైన వంట గ్యాస్ డీలర్లకు,మా సంస్థ ఉద్యోగులకు,అహర్నిశలు సీలిండర్ల బట్వాడాలో నిమగ్న మైన డెలివరీ సిబ్బందికి, భరతమాత బిడ్డలైన వినియోగదారులకు ఫెడరేషన్ అఫ్ ఎల్పిజి డిస్ట్రిబ్యూటర్స్ అఫ్ ఇండియా జాతీయ అధ్యక్షులు పివి రావు దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు.

## కేదారేశ్వర వ్రతం సనాతన ధర్మం ఆధారంగానే నోముకోవాలి



**తొలి అక్షరం/టేకుమట్ల, అక్టోబర్ 30:** టేకుమట్ల మండల ప్ర కండ విశ్వహిందూ పరిషత్ అధ్యక్షుడు కధం రాజేశ్వరరావు ప్రధాన కార్యదర్శి నేరెళ్ల రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ దీపావళి పండుగను సనాతన ధర్మం ఆధారంగానే నోముకోవాలని వాటిలో వాడే అటువంటి వస్తువులలో పూజ సామాగ్రిలో ప్లాస్టిక్ రహితంగా ఉండే విధంగా చూసుకోవాలని విద్యుత్ దీపాలతో ఇంటి అలకంరణ ' చేసుకోవాలి కొవ్వొత్తులతో దీపాలను వెలిగించరాదు సనాతన ధర్మంలో ఉండే పద్ధతిగా చాట చిప్పలు నోము దండలు దూది వత్తులు పిండి ప్రమిదలు ప్రకృతిలో దొరికే అటువంటి వివిధ రకాల పుష్పాలతోఅమ్మవారి నోము నోముకోవాలనిసహజ సిద్ధమైన వాటిని ఉపయోగించడం ద్వారా వివిధ కుల వృత్తుల వారు మేదర కమ్మరి అమ్మేవారు పద్మశాలి చేతి రుద్రం వాళ్లు ఎంతోమందికి వీధి వ్యాపారులకు పూల దుకాణాల వారికి ఎంతో ఉపాధి కలుగుతుంది కాలుష్య కారకములైనటువంటి విపరీతమైనటువంటి పోగులు వచ్చేటువంటి బాణసంచాలకు దూరంగా ఉండాలని సరదాకు చిన్నచిన్నటువంటి పువ్వత్తులు వంటివి లేదా కాకర వత్తులు లాంటివి వాటితో మాత్రమే జరుపుకోవాలని శబ్దం పెద్దగా ఇచ్చేటువంటి శబ్ద కాలుష్యం అయినటువంటివి వాడరాదు ఢిల్లీలో కాలుష్యం మాదిరి మన ప్రకృతిని కాపాడుకోవాలి.

# బీసీ జాతీయ నేత జాజులతో కలిసి నడుస్తా..

- బీసీ సంక్షేమ సంఘంలో చేరిన తీగల ప్రదీప్ గౌడ్
- జాతీయ అధికార ప్రతినిధిగా నియామకం




**తొలి అక్షరం/హనుమకొండ ప్రతినిధి, అక్టోబర్ 30:** సామాజిక ఉద్యమ నాయకుడు, మహాజన సోషలిస్ట్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎస్సీ రిజర్వేషన్ ల వర్గీకరణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన తీగల ప్రదీప్ గౌడ్ బుధవారం హైదరాబాద్ లోని సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో బీసీ సంక్షేమ సంఘంలో చేరారు. సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆయనకు కండువాతో సంఘంలోనికి ఆహ్వానించడంతో పాటు బీసీ సంఘం జాతీయ అధికార ప్రతినిధిగా ప్రకటించారు. ఈ సందర్భంగా తీగల ప్రదీప్ గౌడ్ మాట్లాడుతూ.. తెలుగు రాష్ట్రాల్లో బీసీల సమస్యలను పట్టించుకునే నాయకత్వం కరువయ్యి పదవుల కోసం ఉద్యమాలను తాకట్టుపెట్టిన చరిత్రలు చూస్తున్న సందర్భంలో జాజుల నాయకత్వంలో చిత్తశుద్ధిగా బీసీ ఉద్యమం నడుస్తుందన్నారు. ఇలాంటి సందర్భంలో ఆయనకు అండగా నడవడం అవసరంగా భావించి ఆయనతో కలిసి పనిచేయడానికి సిద్దమైనట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీ ఉద్యమాన్ని ఉవ్వెత్తున ముందుకు తీసుకుపోతామని అన్నారు. బీసీ రిజర్వేషన్ లను సాధించడంతో పాటు బహుజనుల రాజ్యాధికారం సాధించే వరకు మా ప్రయాణం కొనసాగుతుందని అన్నారు. బీసీల పేరు చెప్పుకొని రాజకీయ పార్టీలకు కొమ్ముకాసే నాయకులను, పదవుల కోసం బీసీల పేరు చెప్పుకొనే నాయకులతో బీసీ సమాజం అప్రమత్తంగా ఉండాలన్నారు. బీసీ సమస్యలపైన ఉద్యమం తీవ్రతరం చేస్తామన్నారు.

### పోరాటాన్ని ఉధృతం చేస్తాం: జాజుల శ్రీనివాస్ గౌడ్

గత 15 సంవత్సరాలుగా సామాజిక ఉద్యమాల్లో కొనసాగుతూ బహుజన రాజ్యాధికారం కోసం ఉద్యమాల్లో ఉన్న నాయకుడు బీసీ సంక్షేమ సంఘంలో చేరడం ఆనందంగా ఉందని ఆ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. కులగణన ద్వారా పాక్షిక విజయం సాధించామని అదేవిధంగా బీసీ రిజర్వేషన్ లు సాధిస్తామన్నారు. ప్రదీప్ గౌడ్ రాకతో జాతీయ స్థాయి లో రాష్ట్రములో ఉద్యమ బీసీ బలోపేతం ఔతుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు. నవంబర్ 3 నుండి పోరాటాలను వినూత్నంగా కొనసాగిస్తామన్నారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బైరి రవికృష్ణ, వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు దాడి మల్లయ్య, తాళ్ల సంపత్, భీమగాని యాదగిరి, పెరుమాండ్ల అనిల్, కురిమిళ్ల శ్రీనివాస్, కోలా ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలుకు రైస్ మిల్లర్లు సహకరించాలి: కలెక్టర్ ప్రావీణ్య




**తొలి అక్షరం/హనుమకొండ ప్రతినిధి, అక్టోబర్ 30:** ప్రస్తుత ఖరీఫ్ సీజన్ కు సంబంధించి జిల్లాలో కొనసాగుతున్న దాన్యం కొనుగోలు ప్రక్రియలో రైస్ మిల్లర్లు సహకరించాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, డిఆర్డిఏ, అధికారులు, రైస్ మిలర్లతో ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో ధాన్యం కొనుగోలు ప్రక్రియ పై సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ జీవో 27 ప్రకారం 10% బ్యాంకు గ్యారంటీ, లేదంటే సెక్యూరిటీ డిపాజిట్ ను సమర్పించినట్లయితే ధాన్యాన్ని కేటాయిస్తామని పేర్కొన్నారు. దాన్యం కొనుగోలు ప్రక్రియలో ఒక్కో రైసు మిల్లులకు ఒక్కో వ్యవసాయ విస్తరణ అధికారిని నియమించడం జరుగుతుందన్నారు. వారం రోజుల లోపు బ్యాంకు లేదా సెక్యూరిటీ డిపాజిట్ ను రైస్ మిల్లర్లు సమర్పించాలని సూచించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో రైస్ మిల్లర్లు సహకరించాలని కలెక్టర్ కోరారు. సన్న, దొడ్డు రకం ధాన్యాల లోడులను వేరువేరుగా రైస్ మిల్లులకు తరలించాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఏవైనా సమస్యలు ఎదురైతే 24 గంటల్లోగా అధికారులు పరిష్కరించాలన్నారు. నిబంధనల మేరకు ధాన్యం కొనుగోలు ప్రక్రియను చేపట్టాలని కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, డిఆర్డిఓ నాగ పద్మజ, జిల్లా మార్కెటింగ్ అధికారి అనురాధ, సివిల్ సప్లై కార్పొరేషన్ మేనేజర్ మహేందర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# జీడి మల్లేష్‌ను అభినందించిన బిజెపి రాష్ట్ర కార్యదర్శి ప్రదీప్ కుమార్...

**తొలి అక్షరం/కరీంనగర్ జిల్లా, అక్టోబర్ 30 :** జమ్మికుంట పట్టణ బిజెపి అధ్యక్షుడు జీడి మల్లేష్ కరీంనగర్ జిల్లాలో అత్యధిక బిజెపి సభ్యత్వాలు చేపించడం పట్ల బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్, కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ఈరోజు కరీంనగర్ లో జరిగిన బిజెపి సమావేశంలో జీడి మల్లేష్ ను శాలువా కప్పి అభినందించడం జరిగింది. జమ్మికుంట పట్టణంలోని (39) బూత్ లల్లో సుమారు (11) వేల సభ్యత్వాలు చేపించినట్టు జీడి మలేష్ తెలిపారు. ఇంత పెద్ద ఎత్తున సభ్యత్వం కావడానికి నాతోపాటు బీజేపీ పట్టణ కమిటీ,బూత్ అధ్యక్షుల సమిష్టి కృషి అని తెలిపారు.కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం పట్ల ప్రజలకు ఉన్న విశ్వాసం కారణంగానే ప్రజలు పెద్దయెత్తున, స్వచ్ఛందంగా సభ్యత్వాలు తీసుకున్నారని మల్లేష్ అన్నారు.




# నవంబర్ 2న బీసీ కమిషన్ బృందం పర్యటనకు ఏర్పాట్లను సిద్ధం చేయాలి

- హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



**తొలి అక్షరం/హనుమకొండ ప్రతినిధి, అక్టోబర్ 30:** నవంబర్ 2వ తేదీన బీసీ కమిషన్ బృందం రానున్న నేపథ్యంలో అన్ని ఏర్పాట్లను సిద్ధం చేయాలని హనుమకొండ జిల్లా పి. ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో ఎన్ఐసీ హాల్ లో బీసీ కమిషన్ బృందం రాక నేపథ్యంలో ఉమ్మడి జిల్లాకు చెందిన పలువురు అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ.. బీసీ కమిషన్ ఛైర్మన్ నిరంజన్, సభ్యులు రాపోలు జయప్రకాష్ , తిరుమలగిరి సురేందర్, బాల లక్ష్మి హాజరవుతు న్నారని తెలిపారు. స్థానిక సంస్థల రిజర్వేషన్ల దామాషాపై ప్రజాభిప్రాయ సేకరణ కోసం 2వ తేదీన హనుమకొండ జిల్లా కలెక్టరేట్ కు బీసీ కమిషన్ బృందం రానుందని పేర్కొన్నారు. ఇందుకు ఉమ్మడి జిల్లాకు సంబంధించిన అధికారులు సమన్వయంతో సమావేశం సాగేందుకు కృషి చేయాలన్నారు. ఉమ్మడి జిల్లా నుండి ప్రజా ప్రతినిధులు, అన్ని కుల సంఘాల ప్రతినిధులు రానున్నారని అందుకు హనుమకొండ జిల్లా కలెక్టరేట్లో సమన్వయంతో ఏర్పాట్లు సిద్ధం చేయాలన్నారు. స్థానిక సంస్థల రిజర్వేషన్ల దామాషాపై 2వ తేదీన ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4:00 వరకు ఉమ్మడి వరంగల్ జిల్లాకు సంబంధించి ప్రజా ప్రతినిధులు, బీసీ, ఎస్సి, ఎస్టీ, మైనారిటీ కుల సంఘాల ప్రతినిధుల నుండి దరఖాస్తులను స్వీకరిస్తారని పేర్కొన్నారు. దరఖాస్తుల స్వీకరణ అనంతరం సాయంత్రం 4:30 గంటలకు ప్రెస్ మీట్ లో కమిషన్ బృందం మాట్లాడతారని వివరించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా బీసీ సంక్షేమ శాఖ డిడి జి.రామ్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# రైస్ మిల్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం




**తొలి అక్షరం/ములుగు ప్రతినిధి, అక్టోబర్ 30 :** ములుగు జిల్లాలో రైస్ మిల్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం మహోత్సవం ఘనంగా జరిగింది. ములుగు మండలం ఇంచెర్ల ఎమ్మార్ ఫంక్షన్ ఏర్పాటు చేసిన ప్రమాణ స్వీకారం మహోత్సవానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర రైస్ మిల్ అసోసియేషన్ అధ్యక్షుడు గంప నాగేందర్ హాజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా ములుగు జిల్లా నూతన రైస్ మిల్ అధ్యక్షుడు బాదం ప్రవీణ్ తో పాటు కార్యవర్గ సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నూతనంగా ఎన్నుకోబడిన అధ్యక్షుడితో పాటు సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ములుగు జిల్లా రైస్ మిల్ అసోసియేషన్ కి తన సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేస్తానని, ప్రస్తుతం అసోసియేషన్ పరిస్థితి వెనుక బడి ఉన్నప్పటికీ తనవంతుగా సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ప్రస్తుతం రాష్ట్రంలో రైస్ మిల్లుర్ల పరిస్థితి అయోమయ వ్యవస్థలో ఉందని ఎన్ని ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ సరైన సమయంలో ప్రభుత్వానికి నిర్నిత లక్ష్యాల మేరకు బియ్యాన్ని చెరవేస్తున్నామని తెలిపారు. తొందర్లో రాష్ట్ర ప్రభుత్వంతో చర్చలు జరిపి రైస్ మిల్లర్ల సమస్యలు పరిష్కరించే విధంగా చర్చలు జరుపుతామని తెలిపారు.అనంతరం రైస్ మిల్లర్ల నూతన అధ్యక్షుడు బాదం ప్రవీణ్ మాట్లాడుతూ, తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. రైస్ మిల్లర్ అధ్యక్షులుగా జిల్లాలో ఉన్నటువంటి రైస్ మిల్లర్ల సమస్యలు పరిష్కరించడానికి ఎల్లవేళలా కృషి చేస్తానని తెలియజేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లా నుండి అన్ని జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు వరంగల్ జిల్లా అధ్యక్షులు తోట సంపత్ కుమార్ గారు మరియు హనంకొండ జిల్లా అధ్యక్షులు జగన్ రావు, వివిధ జిల్లాల అధ్యక్షులు కార్యదర్శులు పాల్గొన్నారు.

# తిమ్మాపూర్ మండల మాల మహానాడు కమిటీ నియామకం

**తొలి అక్షరం/కరీంనగర్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 30:** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మహాత్మ నగర్ గ్రామంలోని లక్ష్మి నరసింహ స్వామి కళ్యాణ మండపంలో బుధవారం జాతీయ మాల మహానాడు జిల్లా అధ్యక్షులు కాడే శంకర్ ప్రధాన కార్యదర్శి ఎలుక ఆంజనేయులు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి అంజయ్య ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలొ తిమ్మాపూర్ మండల మాల మహానాడు కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది మండల అధ్యక్షులుగా ఎలుక రాజు, ప్రధాన కార్యదర్శి కర్ర మణికంఠ , గౌరవ అధ్యక్షులుగా బూడిద వినోద్ కుమార్ ఉపాధ్యక్షులుగా ముల్కరవి, దొంత తిరుపతి, సంయుక్త కార్యదర్శి గూడ తిరుపతి,లింగం కుమార్,ముల్కల రాజ్ కుమార్ కోశాధికారులు బూరుగు అంజయ్య,గౌరవ సలహాదారులు మామిడి అనిల్, సుంకే నరేందర్,సోషల్ మీడియా మండల కన్వీనర్ ఎలుక శ్రీధర్, కార్యవర్గ సభ్యులుగా పురం బాబు, రొడ్డ రమేష్, గూడ కృష్ణ, చెవుల తిరుపతి, పురం కిరణ్, ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు రాష్ట్ర నాయకులు మేడి మహేష్, తళ్ల వెంకటేష్, గంట శ్రీనివాస్, ఇరుకుల్ల యాదగిరి, దామెర సత్యం నాయకులు గూడ కమలాకర్, దొంత కనకయ్య, అసోద శ్రీనివాస్, గొల్ల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు. అధ్యక్షులు ఎలుక రాజు మాట్లాడుతూ తిమ్మాపూర్ మండలం మాల మహానాడు బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు.




# చట్టాలపై అవగాహన సదస్సు



**తొలి అక్షరం/టేకుమట్ల, అక్టోబర్ 30 :** టేకుమట్ల మండలంలోని సుబ్బక్క పల్లి గ్రామంలో చట్టాల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని టేకుమట్ల మండల తాసిల్దార్ బుధవారం పౌర హక్కుల దినోత్సవ సందర్భంగా ప్రజలకు అవగాహన కల్పించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రాజ్యాంగం కల్పించిన హక్కులపై అవగాహన కలిగి ఉండాలనిది, ఎస్సీ ఎస్టీలను ఎవరైనా కులం పేరుతో దూషిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటాను అన్నారు సమాజంలో కులాల పట్ల చులకన భావం ఉండరాదని మానవులందరు సమానమేనని కులమతాలకు అతీతంగా కలిసిమెలిసి సమిష్టిబలంతో ముందడుగు వేయాలని చెప్పారు చట్టాల పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని అన్నారు ఏ ఎస్ ఐ దాట్ల కుమారస్వామి గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# లక్ష్మీనగర్‌లో ఓపెన్ జిమ్ నిర్మాణానికి భూమిపూజ



**తొలి అక్షరం/కరీంనగర్ జిల్లా, అక్టోబర్ 30:** కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గం బొమ్మకల్ గ్రామంలోని లక్ష్మీనగర్ లో అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జ్ పురమల్ల శ్రీనివాస్ స్థానిక నాయకులతో కలిసి బుధవారం ఓపెన్ జిమ్ నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఓపెన్ జిమ్ యువతకు ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్యాక్స్ వైస్ ఛైర్మన్ బీరం అంజనేయులు, మాజీ వార్డు సభ్యులు గాదే శ్రీనివాస్, కుర్మ సంఘం పెద్దలు, యువత పాల్గొన్నారు.

# కుటుంబ సర్వే పై శిక్షణ కార్యక్రమం





**తొలి అక్షరం/హసన్ పర్తి : అక్టోబర్ 30 :** హన్మకొండ జిల్లా హసన్ పర్తి మండలం మండల ఎంపిడిఓ ప్రవీణ్ కుమార్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై ఎన్యుమెరేటర్స్ మరియు సూపర్వైజర్స్ కు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమం లో ఏపీఎం ఐకేపీ మరియు ఏ ఈ పీ ఆర్ తదితరులు పాల్గొన్నారు.

# దీపావళి పండుగ రేపా? ఎల్లుండా?

**తొలి అక్షరం/హనుమకొండ ప్రతినిధి: అక్టోబర్ 30 :** ఈ ఏడాది దీపావళి పండుగ రేపా? ఎల్లుండా? అనే సందిగ్ధం ప్రజ ల్లో నెలకొంది. అశ్వీయుజ అమవాస్య రోజున దీపావళి జరుపు కుంటారు. అయితే ఈ ఏడాది అమవాస్య ఘడియలు అక్టోబర్ 31న మ.3.52 నిమిషాల నుంచి నవంబర్ 1న సా.6.16 నిమిషాల వరకు ఉంది. పండితులు చెప్పిన దాని ప్రకారం..రేపు సా 5.36 నుంచి 6.16 వరకు లక్ష్మి పూజ చేసుకోవచ్చు. ప్రతిరోజు పితృ దేవతలకు తర్పణాలు వదిలేవారు ఎల్లుండి చేసుకోవాలి.అలాంటినియమాలు లేని వారు రేపు పండుగ చేసుకోవచ్చు

